News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :49 | ఖమ్మం | మంగళవారం, ఏప్రిల్ 8, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## ఏఐ సాయంతో నకిలీ వీడియోలు సృష్టించారు

### హైకోర్టులో తెలంగాణ ప్రభుత్వం పిటిషన్

- కంచ గచ్చిబౌలి భూముల వివాదం
- జింకలు, నెమళ్లు పారిపోతున్నట్లు నకిలీ వీడియోలు సృష్టించారన్న ప్రభుత్వం
- ప్రభుత్వం తరపున వాదనలు వినిపించిన మేనక గురుస్వామి




కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూముల వ్యవహారంలో ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ - ఏఐ) సాయంతో నకిలీ వీడియోలు, ఆడియో క్లిప్పింగ్స్‌ను సృష్టించారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ప్రభుత్వం తరపున న్యాయవాది మేనక గురుస్వామి వాదనలు వినిపించారు. భూమిని చదును చేసే క్రమంలో బుల్డోజర్లను చూసి జింకలు, నెమళ్లు పారిపోతున్నట్లు నకిలీ వీడియోలను సృష్టించారని పిటిషన్‌లో పేర్కొన్నారు. నకిలీ వీడియోలు సృష్టించిన వారిపై తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ప్రభుత్వం న్యాయస్థానాన్ని కోరింది. ఈ పిటిషన్‌పై ఏప్రిల్ 24న వాదనలు వింటామని హైకోర్టు తెలిపింది.



# బనకచర్ల సంగతేంది?

### వివరాలున్నా ఎందుకు దాస్తుండ్రు

- 5 నెలల క్రితం కేంద్రం నుంచి లేఖ వచ్చినా చెప్తలేరెందుకు
- అన్ని విషయాలు షేర్ చేయాల్సిన అవసరం లేదు: జీఆర్ఎంబీ
- ఇన్ పుట్స్ ఇవ్వకుండా పనులు చేస్తాంటే కుదరదన్న తెలంగాణ
- వాడీ వేడిగా గోదావరి నదీ యాజమాన్య బోర్డు సమావేశం
- బోర్డు తీరుపై తెలంగాణ అధికారులు అసహనం

గోదావరి నదిపై ఏపీ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టు అంశం జీఆర్ఎంబీ మీటింగ్ లో హాట్ టాపిక్ గా మారింది. ఇవాళ గోదావరి నదీ యాజమాన్య బోర్డు ఏకే ప్రధాన్ అధ్యక్షతన జలసౌధలో జీఆర్ఎంబీ సమావేశం జరిగింది. ఏపీ ప్రభుత్వం తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టును తెలంగాణ ప్రస్తావించింది. ఏపీ ప్రభుత్వం సమాచారం, వివరాలు దాచిపెడుతోందని ఆరోపించింది. ప్రాజెక్టు అంశంపై బోర్డుకు కేంద్రం నుంచి లేఖ వచ్చి 5 నెలలు గడిచాయని, కేంద్రం నుంచి లేఖలు వచ్చినా తమకు కనీస సమాచారం ఇవ్వలేదని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టు పూర్తి వివరాలు, దానివల్ల తెలంగాణపై ప్రభావం తదితర వివరాలు అందించాలని తెలంగాణ అధికారులు జీఆర్ఎంబీని కోరారు. బనకచర్ల పై గతేడాది డిసెంబర్ 10న బోర్డుకు ఏపీ నుంచి సమాచారం వచ్చిందని, బోర్డుకు ఇన్ పుట్ ఉన్నా తమకు సమాచారం ఇవ్వలేదని తెలంగాణ అధికారులు ఆరోపించారు. ప్రాజెక్టులపై ఇన్ పుట్స్ ఇవ్వకుండా పనులు చేస్తామంటే కుదరని తెలిపింది. ఫ్లడ్ వాటర్ పేరుతో 40 వేల క్యూసెక్కులు తీసుకెళ్తామని అంటున్నారని, ఈ పేరుతో తెలంగాణ అలోకేటెడ్ వాటర్ తీసుకెళ్లే ప్రమాదం ఉందని ఆరోపించారు. ఇంకా ప్రతిపాదన దశలోనే ఉందని.. డీపీఆర్ ఇంకా తయారు కాలేదని ఏపీ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జీఆర్ఎంబీ

వివరాలు 2లో..

## రోడ్డు ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ మృతి

- అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం యర్రగుంట్ల వద్ద దుర్ఘటన
- ఎదురెదురుగా వచ్చి ఢీకొన్న రెండు కార్లు
- హెచ్ఎన్ఎస్ పీలేరు యూనిట్-2 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమ మృతి



వివరాలు 2లో..

## తెలంగాణలో నూతన ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం



- బీజేపీకి చెందిన అంజిరెడ్డి, మల్క కొమురయ్య ప్రమాణం
- ప్రమాణం చేయించిన చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి
- ముఖ్యమంత్రి సహా పలువురి అండతో తనకు అవకాశం వచ్చిందన్న అద్దంకి దయాకర్

వివరాలు 2లో..

- వంట గ్యాస్ సిలిండర్‌పై రూ. 50 పెంచిన కేంద్రం
- ఈ మేరకు కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరి ప్రకటన
- ఉజ్వల పథక లబ్ధిదారులు, జనరల్ కేటగిరీ వినియోగదారులు ఇద్దరికీ ఈ ధరలు వర్తింపు
- నేటి నుంచే కొత్త ధరలు అమల్లోకి

# గుది 'బండ'

వివరాలు 2లో..

### గ్యాస్ సిలిండర్‌పై రూ. 50 పెంచిన కేంద్రం

### ఉజ్వల గ్యాస్ కనెక్షన్లపైనా ప్రభావం



## ఆక్వా రంగంపై అమెరికా సుంకాల ప్రభావం తాత్కాలికమే

- వివిధ దేశాలపై సుంకాలు పెంచిన ట్రంప్
- ఏపీలోని ఆక్వారంగం పైనా ప్రభావం
- ఆక్వా సమస్యలపై మంత్రి అచ్చెన్నాయుడు సమావేశం



వివరాలు 2లో..

## అమెరికాలో తుపాను బీభత్సం... 17 మంది మృతి

- అమెరికా మధ్య, తూర్పు ప్రాంతాల్లో ప్రకృతి విలయం
- ఒక్క టెనెస్సీలోనే 10 మంది మృతి
- అంధకారంలో 1,40,000 మంది ప్రజలు



టెనెస్సీ రాష్ట్రంలో తుపాను అతలాకుతలం చేసింది. ఈ ఒక్క రాష్ట్రంలోనే 10 మంది మరణించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. కెంటకీలోని జెఫెర్సన్‌టౌన్‌లో టోర్నడో కారణంగా భవనాలు ధ్వంసమయ్యాయని ఓ మీడియా రిపోర్టర్ వెల్లడించారు. సామాజిక మాధ్యమాలు, స్థానిక మీడియాలో షేర్ చేసిన ఫోటోలలో అనేక రాష్ట్రాల్లో తుపాను కారణంగా ఇళ్లు పూర్తిగా దెబ్బతిన్నట్టు కనిపించింది. చెట్లు నేలకూలాయి, విద్యుత్ లైన్లు తెగిపడ్డాయి... కార్లు బోల్తా పడ్డాయి. PowerOutage.us వెబ్‌సైట్ ప్రకారం, ఐదు రాష్ట్రాల్లో దాదాపు 1,40,000 మంది వినియోగదారులకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

వివరాలు 2లో..

## ఎమర్జింగ్ టెక్నాలజీస్ హబ్ గా తెలంగాణను తీర్చిదిద్దుతాం

- భవిష్యత్తు మొత్తం 'ఏఐ'దే అన్న శ్రీధర్ బాబు
- సింగపూర్ కాన్సులేట్ జనరల్ బృందంతో భేటీ
- సింగపూర్ తో కలిసి పనిచేసేందుకు సిద్ధమని వ్యాఖ్య



భవిష్యత్తు మొత్తం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దే అని తెలంగాణ ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ నుంచి రెండు లక్షల మంది ఏఐ ఇంజినీర్లను తయారు చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. సింగపూర్ కాన్సులేట్ జనరల్ ఎడ్గర్ పాంగ్ నేతృత్వంలో ఆ దేశ ప్రతినిధులు ఈరోజు శ్రీధర్ బాబును సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వారికి శ్రీధర్ బాబు వివరించారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్ కు తెలంగాణను హబ్ గా మారుస్తున్నామని చెప్పారు. ఏఐ రంగంలో

వివరాలు 2లో..

## తోపుదుర్తి మాటలు విని జగన్ వస్తున్నాడు... హెలికాప్టర్ కూడా దిగకుండా ఆపే దమ్ము మాకుంది



- రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ కార్యకర్త లింగమయ్య హత్య
- లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించనున్న జగన్
- చావును రాజకీయం చేసేందుకు వస్తున్నాడన్న పరిటాల సునీత

వివరాలు 2లో..

## అమరావతికి రూ.4200 కోట్లు రిలీజ్ చేసిన కేంద్రం

- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ ల కృషి వల్లేనని ఎంపీల వివరణ
- ఏపీ రాజధాని అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందంటున్న నేతలు
- కూటమి పాలనలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందని వెల్లడి



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి కేంద్రం తాజాగా నిధులు విడుదల చేసింది. ప్రపంచ బ్యాంకు, ఏడీబీ మద్దతుతో అమరావతికి రూ. 4200 కోట్లు రిలీజ్ చేసినట్లు ప్రకటించింది. ఏపీలో

వివరాలు 2లో..

# అమరావతికి రూ.4200 కోట్లు రిలీజ్ చేసిన కేంద్రం

- మొదటి పేజీ తరువాయి
కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర అభివృద్ధితో పాటు అమరావతి అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. నిధుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు పలుమార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే కేంద్రం తాజాగా అమరావతి అభివృద్ధికి నిధులు విడుదల చేసింది. పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రాజెక్టులకు సైతం చేయూతనిచ్చింది.
వేల కోట్ల నిధులను ఇప్పటికే అందించింది. ఈ విషయంపై కూటమి పార్టీల ఎంపీలు మాట్లాడుతూ .. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ల కృషి వల్లే రాష్ట్రానికి నిధులు వస్తున్నాయని చెప్పారు. తాజాగా విడుదల చేసిన నిధులతో ఏపీ మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## వక్ఫ్ వివాదం... బీజేపీ నేత ఇంటికి నిప్పు

వక్ఫ్ సవరణ బిల్లు చట్టరూపం దాల్చిన సంగతి తెలిసిందే. పార్లమెంట్ ఉభయసభలు ఆమోదించిన బిల్లుపై రాష్ట్రపతి సంతకం చేయడంతో బిల్లు చట్టంగా మారింది. మరోవైపు వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో మణిపూర్ బీజేపీ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు మొహమ్మద్ అస్కర్ అలీ ఇంటిపై దాడి జరిగింది. దాదాపు 8 వేల మందితో కూడిన గుంపు ఆయన ఇంటికి నిప్పు పెట్టింది. దీంతో, ఆయనకు భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ దాడితో పోలీసులు అలర్ట్ అయ్యారు. అస్కర్ అలీ ఇంటి వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో ముస్లిం సమాజానికి అస్కర్ క్షమాపణ చెప్పారు. మరోవైపు ఈ ఘటన నేపథ్యంలో ఆ ప్రాంతంలో పోలీసులు పలు ఆంక్షలు విధించారు. ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమికూడొద్దని హెచ్చరించారు. తుపాకులు, కత్తులు, కర్రలు, రాళ్లు వంటి వస్తువులు దగ్గర ఉంచుకోవద్దని వార్నింగ్ ఇచ్చారు.

## తెలంగాణ సచివాలయంలో మీనాక్షి షాడో ముఖ్యమంత్రిగా సమీక్షలు చేస్తున్నారు

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ సచివాలయంలో షాడో ముఖ్యమంత్రిగా సమీక్షలు నిర్వహిస్తున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి విమర్శించారు. నిజామాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో గోళ్లు గిల్లుకుంటున్నారని ఎద్దేవా చేశారు.
కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో రాజ్యాంగేతర శక్తుల ప్రమేయం పెరిగిందని ఆరోపించారు. ఏఐసీసీ పెద్దల దృష్టిలో రేవంత్ రెడ్డి బీజేపీ కోవర్టు అని, ఆయనను రాహుల్ గాంధీ కూడా నమ్మడం లేదని అన్నారు. అందుకే రేవంత్ రెడ్డి తోకను కత్తిరించి పక్కన పెట్టారని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డిని అదుపు చేసేందుకు రాహుల్ గాంధీ దూతగా మీనాక్షి నటరాజన్ వచ్చారని అన్నారు. ఆమె ఏ హోదాలో సచివాలయంలోకి అడుగు పెట్టారో చెప్పాలని నిలదీశారు. సచివాలయంలో సమావేశాలు పెట్టాల్సిన ముఖ్యమంత్రి కమాండ్ కంట్రోల్ రూమ్‌లో, గాంధీ భవన్‌లో సమావేశాలు పెట్టాల్సిన మీనాక్షి నటరాజన్ సచివాలయంలో పెట్టడం విడ్డూరంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి పదవిని కాపాడుకునేందుకు బడేబాయ్‌తో చోటేబాయ్ స్నేహం చేశారని ఆరోపించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో డీల్ చేసుకున్నాకే తెలంగాణలోని విశ్వవిద్యాలయాల భూములను అమ్మకానికి పెట్టారని మండిపడ్డారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్, ధర్మపురి అరవింద్ లాంటి వారు ముఖ్యమంత్రికి రక్షణ కవచంలా నిలుస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో తాకట్టు పెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించినందుకు ప్రజలు పశ్చాత్తాపపడుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్రానికి బీఆర్ఎస్ ఇంటి పార్టీ అని, అలాంటి పార్టీని ఓడించినందుకు ఇప్పుడు బాధపడుతున్నారని అన్నారు. ఎన్నికల హామీలలో
దాదాపు అన్నింటికి ఎగనామం పెట్టారని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యమంటేనే హామీలకు సమాధి అని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి అమ్ముడుపోవడం అలవాటేనని, అందుకే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బడే భాయ్‌కి చోటే భాయ్ తోఫా ఇచ్చాడని చురక అంటించారు. కేసీఆర్ అంటే నమ్మకం, మోదీ, రేవంత్ రెడ్డి అంటే అమ్మకమని తెలంగాణ ప్రజలు గుర్తించారని అన్నారు. హెచ్‌సీయూ భూములని అమ్ముకొనిస్తే రేవంత్ రెడ్డికి పట్టపగ్గాలుండవని హెచ్చరించారు. విశ్వవిద్యాలయాల భూముల అమ్మకం తర్వాత కళాశాలల భూముల అమ్మకానికి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయ భూములను ఎవరైనా కొనుగోలు చేస్తే, తాము అధికారంలోకి వచ్చాక వాటిని తిరిగి తీసుకుంటామని కేటీఆర్ చెప్పారని గుర్తు చేశారు.

## అమెరికాలో తుపాను బీభత్సం... 17 మంది మృతి

అమెరికా తూర్పు, మధ్య ప్రాంతాల్లో తుపానులు బీభత్సం సృష్టించాయి. ఈ విపత్తు కారణంగా కనీసం 17 మంది మరణించారని అధికారులు తెలిపారు. కెంటకీ, టెనెస్సీ, అలబామా ప్రాంతాలకు వాతావరణ శాఖ భారీ వర్షపాతం, ఆకస్మిక వరద హెచ్చరికలు జారీ చేసింది. గ్లోబల్ వార్మింగ్ కారణంగా వాతావరణ నమూనాలు, జల చక్రం లయ దెబ్బతింటోందని, దీనివల్ల తరచుగా తీవ్రమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడుతున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. గత సంవత్సరం యునైటెడ్ స్టేట్స్‌లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దేశం అనేక టోర్నడోలు మరియు విధ్వంసకరమైన హరికేన్‌ల తాకిడికి గురైంది.

## హెచ్‌సీయూ ఏఐ వీడియోలు పోస్టు చేశారని బీఆర్ఎస్ నాయకులపై కేసు

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) భూములకు సంబంధించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వీడియోలు, ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారనే ఆరోపణలపై గచ్చిబౌలి పోలీసులు పలువురిపై కేసులు నమోదు చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ నేతలు కొణతం దిలీప్, మన్నె క్రిశాంక్, థామస్ అగస్టీన్‌లపై కేసులు నమోదు చేశారు. ఏఐ వీడియోలు, ఫొటోలు పోస్టు చేశారంటూ గచ్చిబౌలి పోలీసులు ఇదివరకే 7 కేసులు నమోదు చేశారు. ఏఐ ఫొటోలను సృష్టించి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారనే ఆరోపణలతో
బీఆర్ఎస్ సోషల్ మీడియా, ఐటీ టీమ్ సభ్యులను కూడా నిందితులుగా చేర్చారు. వీరితో పాటు హెచ్‌సీయూ వద్ద ఆందోళన చేపట్టిన బీజేపీ, ఏబీవీపీ, సీపీఎం కార్యకర్తలు సహా సుమారు 150 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.
కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్ రెడ్డి, ధ్రువ్ రాఠీ, రవీనా టాండన్, జాన్ అబ్రహం, దియా మీర్జా సహా మరికొందరు ప్రముఖులపై కూడా ఎఫ్ఐఆర్ నమోదు చేసే అవకాశం ఉందని సమాచారం.

## మహిళా విద్యార్థులు అమరావతిలో ఉద్యోగ, వ్యాపార అవకాశాలు అందిపుచ్చుకోవాలి

- ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)
- మేరీస్ స్టెల్లా కాలేజీ లో నావిగేట్ ది కెరియర్ ఆఫ్టర్ గ్రాడ్యుయేషన్ ప్రొగ్రామ్
- ముఖ్యఅతిథిగా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) హాజరు
- డిగ్రీ ఫైనలియర్ స్టూడెంట్స్ తో ఎంపి కేశినేని శివనాథ్ ఇంటరాక్షన్
- జక్కంపూడి లో ఎలీప్ సంస్థకు లక్ష చదరపుఅడుగుల స్థలం
- ఐదు నెలల్లో లైట్ ఇండస్ట్రియల్ ఏరియా అభివృద్ధి
- కేశినేని ఫౌండేషన్ ద్వారా కెరియర్ కౌన్సిలింగ్ సెంటర్ ఏర్పాటు
- ది స్కిల్ షాప్ వారితో విద్యార్థులకు కెరియర్ కౌన్సిలింగ్
- ఉద్యోగ, వ్యాపార అవకాశాలు వివరించిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)
- విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవాలని సూచన

విజయవాడ చాలా మంది లేడీ ఎంటర్ ప్రెన్యూర్స్ ను తయారు చేసింది. కానీ చాలా ఎంటర్ ప్రెన్యూర్స్ అవకాశాలు లేక హైదరాబాద్, అమెరికా, బెంగుళూర్, మద్రాసులోనూ పరిశ్రమలు నడిపిస్తున్నారు. ఇక్కడ వున్న మహిళ విద్యార్థులు ఉద్యోగ,వ్యాపార అవకాశాల కోసం ఎక్కడికో వెళ్లటం ఇష్టం లేదని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతి రాజధాని ప్రాంతంలో రాబోయే అవకాశాలను అందిపుచ్చుకుని భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కోరారు. మేరీస్ స్టెల్లా కాలేజీ లో ఫైనలియర్ స్టూడెంట్స్ కి సోమవారం ఏర్పాటు చేసిన నావిగేట్ ది కెరియర్ ఆఫ్టర్ గ్రాడ్యుయేషన్ ప్రొగ్రామ్ కి ఎంపి కేశినేని శివనాథ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ విద్యార్థులతో ఇంటరాక్షన్ అయ్యారు. మైక్రో బయోలాజీ చదివే దివ్య, టూరిజం చదివే సిఫ్రా, లైఫ్ సైన్స్ చదివే ప్రియ, అగ్రికల్చర్ బి.యస్సీ చదివే మాధురీ, బి.ఎ చదివే ఐశ్వర్య, బి.ఎ జర్నలిజం చదివే హర్షిణి ఉద్యోగావకాశాలు, ఎంటర్ ప్రెన్యూర్స్ గా కావటానికి ప్రభుత్వం అందించే సహకారం గురించి అడిగిన ప్రశ్నలకు ఎంపి కేశినేని శివనాథ్ సవివరంగా సమాధానాలు ఇచ్చారు. విద్యార్థులకి కెరియర్ గైడెన్స్ అందించే దిస్కిల్ షాప్ కి చెందిన కెరియర్ కౌన్సిలర్ ను పిలిపించి విద్యార్థులకు సందేహాలను నివృత్తి చేయించారు. అలాగే విద్యార్థులు ఏ రంగంలో ఆసక్తి వున్నారో తెలుసుకుని చెప్పాలని, వారికి ఆరంగంలో నైపుణ్యత పెంపొందించేందుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ ఏర్పాటు చేయిస్తానన్నారు. కేశినేని ఫౌండేషన్ ద్వారా విద్యార్థుల కోసం కెరియర్ కౌన్సిలర్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.
ఎంపి కేశినేని శివనాథ్ విద్యార్థులతో ఇంటరాక్షన్ సందర్భంగా మాట్లాడుతూ అమరావతిలో చదువుకునే యువతీ యువకులు ఉద్యోగాల కోసం, వ్యాపారాల కోసం ఎక్కడికో వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. చంద్రబాబు గారు
ఆలోచనల్లో 20 ఏళ్ల ముందువుంటారు. దానికి ఉదాహరణ హైదరాబాద్ లో ఐటి విప్లవం అన్నారు. రాబోయే కాలంలో అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ విప్లవం రానుంది. సీఎం చంద్రబాబు నాయుడు అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ ను అభివృద్ధి చేయటానికి కృషి చేస్తున్నారన్నారు. ఇక అమరావతిలో ఇంజనీరింగ్ చదివిన వాళ్లకే కాదు...డిగ్రీ చదివిన వాళ్లకు కూడా మంచి ఉద్యోగ అవకాశాలు వుంటాయన్నారు. కాకపోతే కమ్యూనికేషన్ స్కిల్స్ చాలా ముఖ్యమన్నారు. ఎపిలో ఎన్నో సంస్థలు మెకానికల్ సంస్థలతో పాటు ఆటోమొబైల్ సంస్థలు, ఆర్టిఫిషియల్ ఇంటిల్ జెన్స్ సంస్థలు, డిఫెన్స్ టెక్నాలజీ పరిశ్రమలు పెట్టబోతున్నట్లు తెలిపారు. వీటికంటే ముందు అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ రాబోతున్నట్లు చెప్పారు. అన్నింటికంటే ముఖ్యంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ పెట్టబోతున్నట్లు వివరించారు.

## బనకచర్ల సంగతేంది.. వివరాలున్నా ఎందుకు దాస్తుండ్రు

- మొదటి పేజీ తరువాయి
కార్యదర్శి అజగేషన్ వ్యవహార శైలిని తెలంగాణ అధికారులు ప్రస్తావించారు. రాష్ట్రాలను సంప్రదించకుండానే బోర్డు సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా జీఆర్ఎంబీలో డిప్యుటేషన్‌పై పని చేస్తున్న ఏపీ, తెలంగాణకు చెందిన అధికారులను అజగేషన్ వేధిస్తున్నారని, మహిళా ఉద్యోగులను అసభ్యకర మాటలతో దూషిస్తున్నారని ఫిర్యాదు చేశారు. సమావేశంలో తెలంగాణ నీటి పారుదలశాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఇంజినీర్ ఇన్ చీఫ్ అనిల్, ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావు తదితర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

## సామాన్యులకు షాక్... భారీగా గ్యాస్ ధరల పెంపు!

వంట గ్యాస్ ధరను పంపిణీ సంస్థలు సిలిండర్‌కు రూ.50 పెంచాయని కేంద్రమంత్రి హర్‌దీప్ సింగ్ పూరి సోమవారం వెల్లడించారు. జనరల్ కేటగిరీ వినియోగదారులతో పాటు ఉజ్వల పథక లబ్ధిదారులకు కూడా ఈ పెంపు వర్తిస్తుందన్నారు. రేపటి నుంచే కొత్త ధరలు అమల్లోకి వస్తాయని మంత్రి తెలిపారు. ఈ పెంపుతో 14.2 కిలోల ఎల్పీజీ సిలిండర్ ధర సాధారణ వినియోగదారులకు రూ. 803 నుంచి రూ. 853కు, ఉజ్వల్ సిలిండర్ రూ. 503 నుంచి రూ. 553కు చేరనుంది. అటు... పెట్రోల్, డీజిల్‌పై లీటర్‌కు రూ. 2 చొప్పున ఎక్సైజ్ డ్యూటీని పెంచగా, ఆ భారాన్ని చమురు కంపెనీలే భరించనున్నాయి.

## ఆక్వా రంగంపై అమెరికా సుంకాల ప్రభావం తాత్కాలికమే

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు పెంచుతూ తీసుకున్న నిర్ణయం ఏపీలోని ఆక్వారంగంపై కూడా పడింది. దీనిపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. ఆక్వా రంగంపై అమెరికా టారిఫ్ ల ప్రభావం తాత్కాలికమేనని అన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆక్వా సమస్యలపై మంత్రి అచ్చెన్నాయుడు అధ్యక్షతన నేడు కీలక సమావేశం జరిగింది. ఆక్వా రంగ నిపుణులు, వ్యాపారులు, అధికారులు ఈ భేటీలో పాల్గొన్నారు. అమెరికా సుంకాలు, ఆక్వా రంగానికి ఇబ్బందులపై చర్చించారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, ఆక్వా రంగాన్ని తిరిగి గాడిన పెట్టేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. దిగుమతులపై ఆధారపడకుండా దేశీయ ఆక్వా ఉత్పత్తులను సద్వినియోగం చేసుకుందాం అని సాగుదారులకు పిలుపునిచ్చారు. రైతులు, సీడ్స్ ఉత్పత్తిదారులు, నిపుణులు, ఫీడ్ తయారీదారులతో కమిటీ ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు.

### తోపుదుర్తి మాటలు విని జగన్ వస్తున్నాడు... హెలికాప్టర్ కూడా దిగకుండా ఆపే దమ్ము మాకుంది

ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ అధినేత జగన్ రేపు పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో రాప్తాడు టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి మాటలు విని జగన్ వస్తున్నాడని... ఆయన హెలికాప్టర్ దిగకుండా ఆపే దమ్ము, శక్తి తమకు ఉందని అన్నారు. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన గొడవను తోపుదుర్తి సోదరులు రాజకీయం చేస్తున్నారని సునీత మండిపడ్డారు. వైసీపీ కార్యకర్త లింగమయ్య మరణంపై బాధ పడిన తొలి వ్యక్తి తానేనని ఆమె చెప్పారు. లింగమయ్యను హత్య చేసిన వ్యక్తులను వెంటనే అరెస్ట్ చేయాలని అన్నారు. చనిపోయిన లింగమయ్య కుటుంబానికి సాయం చేసేందుకు తాను ముందుంటానని చెప్పారు. తోపుదుర్తి బ్రదర్స్ చెప్పిన మాటలు విని రాప్తాడు నియోజకవర్గంలో రాజకీయాలు చేయవద్దని జగన్ కు సునీత సూచించారు.
గతంలో పరిటాల రవి పులివెందులకు వెళ్లినప్పుడు మీరు అడ్డుకున్నారని జగన్ పై మండిపడ్డారు. వాహనాలను ఆపేసి కేవలం మూడు వాహనాలకు మాత్రమే అనుమతిని ఇచ్చారని అన్నారు. ఒక చావును రాజకీయం చేయడానికి జగన్ ఇప్పుడు రాప్తాడుకు వస్తున్నాడని దుయ్యబట్టారు. బీసీలపై జగన్ కు అంత ప్రేమ ఉంటే... రాప్తాడు ఇంఛార్జిగా బీసీకి అవకాశం ఇవ్వాలని సవాల్ విసిరారు. జగన్ పర్యటన సందర్భంగా టీడీపీ నేతలు, కార్యకర్తలు సహనం కోల్పోవద్దని సునీత కోరారు.

## రోడ్డు ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ మృతి

ఏపీలోని అన్నమయ్య జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. సంబేపల్లి మండలం యర్రగుంట్ల వద్ద రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో హెచ్ఎన్ఎస్ పీలేరు యూనిట్-2 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమ అక్కడికక్కడే మృతిచెందారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. రాయచోటి కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌కు వెళ్లి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. క్షతగాత్రులను కలెక్టర్ శ్రీధర్ పరామర్శించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎమర్జింగ్ టెక్నాలజీస్ హబ్ గా తెలంగాణను తీర్చిదిద్దుతాం

- మొదటి పేజీ తరువాయి
ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చిదిద్దుతామని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలను నెలకొల్పుతున్నామని చెప్పారు. ఏడాది వ్యవధిలోనే ఐటీ, హాస్పిటాలిటీతో పాటు ఇతర రంగాల్లో 70 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు ప్రారంభమయ్యాయని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటును కేవలం హైదరాబాద్ కే పరిమితం చేయకుండా... కరీంనగర్, వరంగల్ లాంటి నగరాలకు కూడా విస్తరిస్తున్నామని చెప్పారు. స్కిల్ డెవలప్ మెంట్, టెక్నాలజీ రంగాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

## తెలంగాణలో నూతన ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం

భారతీయ జనతా పార్టీకి చెందిన అంజిరెడ్డి, మల్క కొమురయ్య శాసనమం డలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. నూతన ఎమ్మెల్సీలతో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీలు రఘునందన్ రావు, డాక్టర్ కె. లక్ష్మణ్ తదితరులు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన అద్దంకి దయాకర్ కూడా శాసనమండలి సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరుల సహకారంతో తనకు ఈ అవకాశం లభించిందని ఆయన అన్నారు.

## బాధితులకు సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ

- కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఏప్రిల్ 07 (సి కె న్యూస్) చేగుంట :దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి చొరవతో సీఎంఆర్ఎఫ్ చెక్ పంపిణీ కార్యక్రమం





చేగుంట మండలం రెడ్డి పల్లి మరియు చిన్న శివనూర్ గ్రామంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో రెడ్డిపల్లి గ్రామానికి చెందిన బాధితులు బోండ్ల రంజీత్ 37500 మరియు చిన్న శివుడు గ్రామానికి చెందిన కమ్మరి వెంకటేశం 28000 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు చేగుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ దుబ్బాక అసెంబ్లీ యువజన ఉపాధ్యక్షులు బొల్ల ప్రశాంత్ రెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు చిన్నశేన్న నర్సింలు గ్రామ నాయకులు సత్యం, తిగుళ్ళ దామోదర్, తలారి జ్ఞానేశ్వర్, తలారి వెంకటేష్, మంద నర్సింలు, తిగుళ్ల కృష్ణ, గాండ్ల పవన్, తదితరులు పాల్గొన్నారు

## సమస్యల వలయంలో కాలనీలు...

- స్థానిక సంస్థలపై సిపిఎం ఇంటింటి సర్వే.
- కరెంటు స్తంభాలు లేవు.
- డ్రైన్లు పూడిక తీయడం లేదు.
- దరఖాస్తులు పెట్టి అలసిపోయాం...
- కానీ కొత్త పెంఛన్లు, రేషన్ కార్డులు రాలేదు...
- సిపిఎం నాయకులతో ప్రజల ఆవేదన.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 07, సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలోని 20 వార్డులలో స్థానిక సమస్యలపై ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందని పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. అందులో భాగంగా 14 వ వార్డు అశోక్ నగర్ కాలనీలో సోమవారం ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ సర్వేలో ప్రభుత్వం మారినా తమ బ్రతుకులు మారలేదని గత అనేక సంవత్సరాలుగా రేషన్ కార్డు కోసం దరఖాస్తులు చేసుకున్నప్పటికీ రేషన్ కార్డు మంజూరు కాలేదని గ్రామసభలో పేరు చదివిన రేషన్ షాప్ కు వెళ్లి అడిగితే పేర్లు రాలేదని చెబుతున్నారని సర్వే బృందం వద్ద ప్రజలు తమ ఆవేదనను వెలిబుచుకున్నారు.. వృద్ధాప్య,వితంతు పింఛన్ల కోసం గతంలో అనేకసార్లు అధికారులకు దరఖాస్తులు చేసుకోవడంతో పాటు కొత్త ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలలో కూడా దరఖాస్తులు చేసుకున్నామని కానీ నేటికీ పింఛన్లు మంజూరు కాలేదని వాపోయారు.. కాలనీలో అపరిష్కృతమైన సమస్యలు ఉన్నాయని పట్టించుకునే నాధుడే లేదని అన్నారు. కరెంటు స్తంభాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తక్షణమే కరెంటు స్తంభాలు వేయాలని వారు కోరారు. కాలనీలో సైడ్ కాలువలలు పూడిక తీయమని పదేపదే గ్రామ పంచాయతీ అధికారులను కోరిన ఫలితం లేకుండా పోతుందని డ్రైన్ పూడిక తీయడం లేదని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ కాలనీలలో తీవ్రమైన సమస్యలు నెలకొని ఉన్నాయని వాటిని పరిష్కరించడం లో ప్రభుత్వం,అధికారులు వైఫల్యం చెందుతున్నారని అన్నారు. తక్షణమే అధికారులు స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని లేకుంటే రానున్న కాలంలో సిపిఎం ప్రజలను కదిలించి ఉద్యమాలు చేపడుతుందని హెచ్చరించారు. ఈ సర్వే కార్యక్రమం లో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు చాట్ల శ్రీనివాస్ డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి డి సతీష్ బాబు శాఖా కార్యదర్శి గోవర్ధన ఝాన్సీ సభ్యులు సరోజినీ, సుశీల,రమణ, జానకమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు..



## రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కార గ్రహీతకు సన్మానం



పలమనేరు నియోజకవర్గం ఏప్రిల్ 7 సి కె న్యూస్: విశ్వావసు నూతన సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారాన్ని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అందుకున్న పలమనేరు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షుడు పి తులసినాదం నాయుడును, పలమనేరు కమ్మ అభ్యుదయ సేవా సంఘం సభ్యులు ఆదివారం నాడు కళామందిరం నందు ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....తెలుగు భాషకు ఎవరూ చేయలేనంతగా, సేవలు చేసిన, చేస్తున్న తులసి నాదం నాయుడును ప్రభుత్వం గుర్తించి, పురస్కారాన్ని అందించడం పలమనేర్కే గర్వకారణం అని ఈ సందర్భంగా తెలియజేశారు.

తులసినాదం నాయుడు ను సత్కరించడం అదృష్టంగా భావిస్తున్నామని ,ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మధుసూదన్ రావు, కన్నయ్య నాయుడు, జగదీష్ నాయుడు, నివాస్ కుమార్, చంద్రశేఖర్ నాయుడు, హేమ, శాంతమ్మ, మార్కొండనాయుడు, రుద్ర మూర్తి నాయుడు, రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పులిహార, బట్టర్ మిల్క్ మరియు వాటర్ ప్యాకెట్లు వితరణ.






**ఐ టి సి . పి ఎస్ పి డి, లిమిటెడ్ యూనిట్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో**

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 07,భద్రాద్రి జిల్లా భద్రాచలం శ్రీరామ నవమి పర్వదినం మరియు పట్టాభిషేకం పర్వదినాల సందర్భంగా భద్రాచలం విచ్చేస్తున్న భక్త మహాశయులకు శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆ శ్రీ రాముని ఆశీస్సులు అందరికీ కలిగి ఉండాలని, భక్తులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ భక్తుల దాహార్తి తీర్చడం కోసం సుమారు 15,000 మంది భక్తులకు బట్టల మిల్క్ ప్యాకెట్లు, పులిహార, వాటర్ ప్యాకెట్లు ఆదివారం మరియు సోమవారం నాడు పంపిణీ చేశారు. ఈ విధమైన కార్యక్రమం చేయడంలో పాల్గొనడం మాకు ఎంతో సంతోషంగా ఉందని, ఇదే విధంగా ఆ రాముడి ఆశీస్సులతో భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమం ఐ టి సి ఆధ్వర్యంలో భద్రాచలం మహిళా సమితి మహిళలు చే బట్టర్ మిల్క్, పులిహార, వాటర్ ప్యాకెట్లు యాత్రికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ యాజమాన్యం వారు, కమిటీ వారు, మరియు తదితరులు పాల్గొన్నారు,

# పట్టాభి రాముడు ...!







**-నేత్రపర్వంగా రామయ్య పట్టాభిషేకం.**
**-హాజరైన రాష్ట్ర గవర్నర్.**
**-స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పణ.**
**-భద్రాద్రిలో మిన్నంటిన రామనామ స్మరణలు.**

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 07, కళ్యాణ రాముడు రారాజుగా మారారు. 'తక్కువేమీ మనకు రాముడు ఒక్కడుండు వరకు'అంటూ భక్తులు చేసిన శ్రీరామ నామ స్మరణలు మిన్నంటాయి. అర్చకుల వేద మంత్రోచ్ఛారణతో మిథిలా ప్రాంగణం పులకించింది. దక్షిణ అయోధ్యపురి భద్రగిరి భక్తులతో అలరారింది. శ్రీరామ పట్టాభిషేకం వేడుక నేత్రపర్వంగా సాగింది. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ వర్మ ఈ వేడుకకు హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో ప్రధాన వేడుకలైన శ్రీ సీతారాముల కళ్యాణం, పట్టాభిషేకం తదితర మహోత్సవాలకు హాజరైన భక్తజనం తీపి జ్ఞాపకంతో వెనుదిరిగింది

**వైభవంగా శ్రీరామ పట్టాభిషేకం :**

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం సన్నిధిలో మిథిలా ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన శ్రీరామ పట్టాభిషేకం వేడుక భక్తులను అలరించింది. తొలుత రామాలయం భద్రుని మండపంలో అర్చక స్వాములు స్వామివారి పాదుకలకు అభిషేకం జరిపారు. రాజ లాంఛనాలతో పవిత్ర పావన గౌతమీ నదీ తీరం నుంచి తీర్థములు తీసుకొచ్చారు. భాజా భజంత్రీల సందడి, సన్నాయి మేళాలు,భక్తుల కోలాటంతో శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని ఊరేగింపుగా మిథిలా ప్రాంగణముకు తీసుకొచ్చారు. శిల్పకళా శోభిత కళ్యాణ మండపంపై స్వామివారిని వేంచేంపజేశారు. అర్చక స్వాములు తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం నిర్వహించారు. స్వామివారికి పాదుకలు, రాజదండం, రాజముద్రిక, స్వర్ణ కిరీటం, ఖడ్గం, రత్నాభరణం ధరింప చేశారు. శ్రీరామ పట్టాభిషేక పారాయణం గావించారు. ఋగ్వేదము, యజుర్వేదం,సామవేదం,ఆదరణ వేదం,విష్ణు పురాణం,భగవత్ శాస్త్రం తదితర పారాయణములు కూడా గావించారు. పుష్కర నది జలాలతో మహాకుంభ తీర్థప్రోక్షణ చేశారు. పుష్కర నది జలాలతో మహాకుంభ తీర్థప్రోక్షణ గావించారు. 11 శ్లోకాలను



పట్టించి స్వామివారికి హారతి ఇచ్చారు. అర్చక స్వాములు భక్తులచే పలు స్తోత్రాలను పఠింపజేశారు. శ్రీరామ నామ స్మరణలతో మిథిలా ప్రాంగణం ప్రతిధ్వనించింది. పట్టాభిషేకం అనంతరం భక్తులపై అర్చక స్వాములు పుణ్య నదీ జలాలను చల్లారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శ్రీరామ పట్టాభిషేకం వేడుకకు హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. మహోత్సవాన్ని ఆద్యాంతం తిలకించారు. తొలుత రామాలయంను గవర్నర్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం ఐటీడీఏ పిఓ రాహుల్, రామాలయం ఈవో రమాదేవి తదితరులు పట్టాభిషేకం వేడుకలో పాల్గొన్నారు. గవర్నర్ పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు







నిర్వహించారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో ముఖ్య వేడుకలైన శ్రీ సీతారాముల వారి కళ్యాణం, శ్రీ రామ పట్టాభిషేకంకు దేశ నలుమూలల నుంచి హాజరైన భక్తజనం తీపి జ్ఞాపకాలతో వెనుదిరిగింది. ఈ వేడుకల విజయవంతంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, రామాలయం ఈవో కీలక భూమిక పోషించారు

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ని సన్మానించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 07, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ జిష్ణుదేవ్ వర్మ గారు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారి పట్టాభిషేకానికి విచ్చేసిన సందర్భంగా వారిని భద్రాచలంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం శాఖ వారు కలిసి శాలువాతో సన్మానించి మెమోంటోను అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన మరియు పేద మారుమూల ప్రజల సంక్షేమం కొరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం శాఖ వారు ఉచిత కంటి శస్త్ర చికిత్సా శిబిరము తేది 06-11-2024 నుండి తేది: 15-02-2025 వరకు నిర్వహించి 168 గ్రామాలు, 12 మండలాల్లో గల 1075 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించామని, ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్ గారి పూర్తి సహకారంతో కంటి చూపు అందించడం జరిగిందని జిల్లా కోఆర్డినేటర్ డా.ఎస్.ఎల్. కాంతారావు తెలపగా, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గారు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం శాఖ వారి సేవలను అభినందించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు, వి. శ్రీనివాసరావు రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, వై. సూర్యనారాయణ స్టేట్ మేనేజింగ్ కమిటీ మెంబర్, జి.రాజారెడ్డి, ట్రెజరర్, గాలీబ్ (కొత్తగూడెం శాఖ వారు), జి.సంజీవరావు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఈపీ ఆపరేటర్ల సూటబుల్ జాబ్ ఇతర సమస్యలు పరిష్కరించాలి.

- సింగరేణి సిఎండి బలరాంకి వినతి పత్రం అందజేసిన ఆపరేటర్లు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 07,**

సింగరేణి వ్యాప్తంగా ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సూటబుల్ జాబ్ ఇతర సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరుతూ ఈ పి ఆపరేటర్ల ఆధ్వర్యంలో పీకే ఓసి పర్యటనకు విచ్చేసిన సింగరేణి సిఎండి బలరాంకి సంతకాల సేకరణతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ముందుగా ఆపరేటర్లు శాలువాతో ఎండిని ఘనంగా సత్కరించారు. అనంతరం ఆపరేటర్లు మాట్లాడుతూ గత సంవత్సరం సంస్థకు నిర్దేశించిన వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యం సమిష్టి కృషితో డబ్బే రెండు మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఇదే సమిష్టి కృషితో పనిచేస్తామని ఆకాంక్షిస్తూ ఎండికి ఆపరేటర్లు శుభాకాంక్షలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ఈ వార్షిక ఉత్పత్తి లక్ష్యం నిర్దేశిత డబ్బే ఆరు మిలియన్ టన్నుల లక్ష్యసాధనకు రక్షణతో కూడిన ఉత్పత్తికి పాటుపడతామని ఆపరేటర్లుగా తగు సహకారం అందిస్తామని వారు తెలిపారు. అలాగే ఉత్పత్తి లక్ష్యసాధనలో ప్రథమ స్థానంలో ఉండే ఈ పీ ఆపరేటర్ల సమస్యల పరిష్కారానికి కూడా యాజమాన్యం దృష్టి పెట్టాలని ఎండిని కోరారు , ఈ పి ఆపరేటర్ల సూటబుల్ జాబ్ సమస్యకు సంబంధించి గత మూడున్నర ఏళ్ల క్రితం కేంద్ర కార్మిక శాఖ అధికారుల మధ్యవర్తిత్వం లో హైదరాబాదులో సింగరేణి యాజమాన్యానికి ఆరు కార్మిక సంఘాలకు కుదిరిన వ్రాతపూర్వక ఒప్పంద నేటికీ అమలు కానీ కారణంగా అనారోగ్య కారణంగా ఆపరేటర్లుగా భారీ యంత్రాలు నడపటానికి అర్హులు కానీ ఆపరేటర్లకు (మెడికల్ అన్ ఫిట్) వారి డిసిగ్నేషన్ మారకుండా న్యాయం చేసే విధంగా ఒక కమిటీని వేసి త్వరితగతిన సమస్య పరిష్కరిస్తామని ఆ ఒప్పందపు సారాంశం నేటికీ కమిటీ వేయని కారణంగా అనేకమంది ఆపరేటర్లు డి ప్రమోట్ జనరల్ మజ్దూర్లుగా పని చేయాల్సిన ప్రత్యేక పరిస్థితి దయచేసి మీ హయాంలోనైనా ఉత్పత్తి లక్ష్య సాధనలో ముందు వరసలో ఉండే ఈపి ఆపరేటర్ల కు న్యాయం చేసే విధంగా తగు చర్యలు చేపట్టాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం రీజియన్ స్థాయితోపాటు సింగరేణి వ్యాప్తంగా అన్ని ఓపెన్ కాస్ట్ గనులలో పనిచేస్తున్న రెండేళ్ల సర్వీసు పూర్తిచేసిన "సి" గ్రేడ్ ఆపరేటర్లకు అందరికీ సత్వరమే గ్రేట్ టెస్టులు నిర్వహించి"సి" గ్రేడ్ ప్రమోషన్స్ ఇవ్వాలి , కొత్తగూడెం రీజియన్ నుండి గోదావరిఖని టీటీసీకి శిక్షణ తరగతులకు హాజరయ్యే ఆపరేటర్లకు రాను బోను ఓడి ఇవ్వాలి, ఇన్సెంటివ్ పునః సమీక్షించాలి ,ప్లే డే, పీ హెచ్ డీ లపై కోత ఆంక్షలు ఎత్తివేయాలి , ఓసి గనులలో అవసరమైన డోజర్స్, గ్రేడర్లు వాటర్ స్ప్రింక్లర్లు మరియు ఇతర భారీ యంత్రాలు చెల్లించిన సొమ్ముకు తగ్గ పనిచేసే నాణ్యమైన యంత్రాలు కొనుగోలు చేయాలి, నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలు సాధించిన సందర్భంగా మణుగూరు ఏరియా ఉద్యోగులందరికీ ఒక జ్ఞాపిక బహుకరించాలి మరియు స్వీట్ ప్యాకెట్లు అందజేయాలి, మణుగూరులో మరికొన్ని ఎంసి క్వార్టర్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలి నిధులు కేటాయించాలి, పీవీ కాలనీలో అంతర్గత రోడ్లు మరమ్మత్తులు చేపట్టాలి, మణుగూరు మనుగుడకై ఉన్న గనులకు విస్తరణ అనుమతులతో పాటు కొత్తగనులు ప్రారంభించాలనీ ఎండి గారిని మనవి చేసినట్లు వారు తెలిపారు ఈ కార్యక్ర ఆపరేటర్లు ఎం మహి,కె బాబులాల్ , జి ఇస్సాక్ , మేకల కేశవస్వామి , ఆకుల కృష్ణారావు , గోశిక కుమారస్వామి, అంకం లక్ష్మీనారాయణ, జనార్ధన్, ఊకే సమ్మయ్య,శాంతయ్య, ప్రతాపరెడ్డి,గుగులోత్ దశరథ్, ఎం శ్రీనివాస్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత, పి ఏ సీ ఎస్ మాజీ డైరెక్టర్ కుమార్



**ఏప్రిల్ 07 ( సీ కే న్యూస్) చేగుంట**

నార్సింగి మండలం భీమ్రావుపల్లి విలేజ్ లో ఇటీవల మరణించిన ఇప్పకింది బాలమ్మ విషయం తెలుసుకున్న దుబ్బాక ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు వారి కుటుంబానికి 3000 మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పి ఎసిఎస్ డైరెక్టర్ గరిజాల కుమార్ కిష్ట రాములు ఇప్పకింది మహేష్ ఇప్పకింది నాగరాజు నల్ల పోచయ్య కాపు ప్రవీణ్ ఇప్పకింది ముత్యాలు తదితరులు పాల్గొన్నారు

# వాహ్వా...ట్రైబల్ మ్యూజియం ...!





- పిఓ రాహుల్ కు గవర్నర్ అభినందనలు...
- ట్రైబల్ మ్యూజియంను ప్రారంభించిన గవర్నర్...
- గిరిజన సాంప్రదాయ స్వాగతం..
- గిరిజన సంస్కృతి గొప్పది : గవర్నర్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 07,** భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియంను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ వర్మ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవ వేడుకకు హాజరైన రాష్ట్ర గవర్నర్ కు ఐటీడీఏ వద్ద గిరిజన సంప్రదాయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ ట్రైబల్ మ్యూజియంను సందర్శించారు. గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా ట్రైబల్ మ్యూజియంలో ఏర్పాటు చేసిన వివిధ వస్తువులను చూసి గవర్నర్ ఐటీడీఏ పీవో రాహుల్ ని ప్రత్యేకంగా అభినందించారు. భావితరాలకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని గవర్నర్ ఈ సందర్భంగా ప్రశంసించారు. గిరిజనులను ఇంకా అన్ని విధాల అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని గవర్నర్ ఈ సందర్భంగా పిఓ కు తెలిపారు. ఇంకా ట్రైబల్ మ్యూజియంను ఆధునికరించాలని కోరారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలకు సంబంధించిన కళాఖండాలను తయారు చేస్తున్న గిరిజనులకు వాటిని సందర్శకులకు విక్రయించి ఉపాధి అవకాశాలు కల్పించుకునేలా చొరవ చూపాలని ఆయన అధికారులకు సూచించారు. ట్రైబల్ మ్యూజియం వద్ద ఏర్పాటు చేసిన వివిధ రకాల మట్టి ఇల్లులు, ట్రెడిషనల్ హౌస్ లు వీక్షించి గవర్నర్ ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఆదివాసి గిరిజన మహిళలు తయారుచేసిన గిరిజన వంటకాలను చవిచూసి మరల భద్రాచలం వచ్చినప్పుడు తప్పనిసరిగా గిరిజన వంటకాలను తనివి తీర భోజనం చేస్తానని ఆయన మహిళలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గవర్నర్ ఫోటో దిగి అక్కడున్న వారిని ఆనందింప చేశారు.




ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఐటీడీఏ పీవో బి.రాహుల్, ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ఐటీడీఏ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయంగా మారుతున్న హెూర్డింగ్స్.

**అనుమతులు లేని హెూర్డింగ్స్ తో పొంచి ఉన్న ముప్పు.**

**రెప్పపాటు లోనే ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు.**

**అనుమతులు లేకుండానే హెూల్డింగ్స్ ఏర్పాట్లు.**

**దారి పొడుగుతా ఉన్న అనుమతులు లేని హెూర్డింగ్స్ ను తొలగించాలి.**

**అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన హెూటింగ్స్ పై చర్యలు తీసుకోవాలి.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 07,**చుంచుపల్లి, లక్ష్మీదేవి పల్లి కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు వెంబడి ప్రమాదాలకు నిలయంగా మారుతున్న అనుమతులు లేని హెూర్డింగ్స్. చుంచుపల్లి మండల పరిధిలో రుద్రంపూర్ నేషనల్ హైవే రోడ్డులో అక్రమంగా పంచాయతీల అనుమతులు లేకుండా ఎవరి ఇష్టం వచ్చిన రీతిగా వారు హెూర్డింగ్స్ ఏర్పాటు చేసుకున్నారు. ముందస్తు గా పంచాయతీలలో రుసుము చెల్లించి అనుమతుల తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఎక్కడెక్కడో హాస్పటల్ ప్రారంభోత్సవాలు అయితే అడ్వటైజ్మెంట్ మాత్రం అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇవేమీ పంచాయతీ మున్సిపల్ అధికారులకు కనిపించడం లేదు. రుద్రంపూర్ శ్రీ ఇంక్లైన్ లక్ష్మీదేవి పల్లి ఇలా ఎక్కడపడితే అక్కడ హెూర్డింగ్స్ సొంతగా ఏర్పాట్లు చేసుకున్నారు వాటి నిర్వాహకులు. ఇక్కడ వరకు అంతా బాగానే ఉంది కానీ రోడ్డు వెంబడి వెళ్లే వాహనదారులు హెూర్డింగ్స్ చూస్తూ రెప్పపాటు లోనే ప్రమాదాలకు గురవుతున్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ రామవరం ముదిరాజ్ భవనం వద్ద హెూర్డింగ్స్ ఏర్పాటు చేశారు. వీటికి అనుమతులు ఉన్నాయా వీటివల్ల ఎవరికి ఉపయోగం పంచాయతీలకు మున్సిపాలిటీలకు ఆదాయం రాకుండా గండి కొడుతున్నారు. మరి పంచాయతీలకు మున్సిపాలిటీలకు ఆదాయం సమకూర్చే ఇటువంటి వాటిపైన అధికారులు దృష్టి పెడితే బావుంటుంది. గతంలో దినపత్రిక లో ప్రచురించినప్పటికీ ఆనాడు వెంటనే స్పందించిన అధికారులు హడావుడి చేసినారు తప్ప పూర్తిగా నియంత్రించ లేకపోయారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి హెూర్డింగ్స్ ను పూర్తిగా తొలగించి రోడ్డు వెంబడి వెళ్లే వాహనదారులు ప్రమాదాలకు గురికాకుండా హెూర్డింగ్స్ తొలగించి ప్రాణాలు కాపాడాలని కోరుతున్న ప్రజలు.




# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుకు చర్యలు చేపట్టాలి.

- ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో సింగరేణి సిఎండి ఎన్ బలరాంకి వినతిపత్రం అందజేసిన కాంట్రాక్ట్ కార్మికులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 07,** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుకు చర్యలు చేపట్టాలనీ కోరుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో సోమవారం పీకే ఓసి పర్యటనకు విచ్చేసిన సింగరేణి సిఎండి ఎన్ బలరాం కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మణుగూరు ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్ మాట్లాడుతూ సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు గత సంవత్సరం సింగరేణి సంస్థ సాధించిన వార్షిక లాభాల నుండి ప్రత్యేక ప్రోత్సాహక బహుమతిగా ఐదు వేల రూపాయలు చెల్లించి కాంట్రాక్ట్ కార్మికుల మనసులు గెలుచుకున్నందుకు బలరాంకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకోవడం తో పాటు కృతజ్ఞతాపూర్వకంగా శాలువాతో సత్కరించి గౌతమ బుద్ధుని చిత్రపటం బహుకరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అదేవిధంగా తమ విజ్ఞప్తిని మన్నించి గైర్ హాజరు కాంట్రాక్ట్ కార్మికులకు పెనాల్టీ విధింపులో ఆంక్షలు సడలించినందు కు కూడా ధన్యవాదాలు తెలిపారు. అలాగే నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశానంటిన ఈ సమయంలో కాంట్రాక్ట్ కార్మికులకు వస్తున్న ఈ జీతాలతో కుటుంబాలను వెళ్లదీయడం చాలా కష్టంగా ఉందని దయచేసి రాష్ట్ర ప్రభుత్వ జీవో లేదా హై పవర్ కమిటీ వేతనాలు ఏదో ఒకటి కాంటాక్ట్ కార్మికులకు వేతనాల పెంపుకు తగు చర్యలు చేపట్టాలని కోరారు. హై పవర్ కమిటీ వేతనాల చెల్లింపుకు చర్యలు చేపట్టాలి, ప్రతి నెల ఏడవ తేదీ నాటికల్లా నిబంధనల ప్రకారం కాంటాక్ట్ కార్మికుల బ్యాంకు ఖాతాలలో సింగరేణి యాజమాన్యం వేతనాలు జమ చేయాలి,ఈఎస్ఐ వైద్య సౌకర్యంతో పాటు విద్య, వైద్యం, సోషల్ సెక్యూరిటీ కై భీమా పథకాలు అమలు చేయాలి,సింగరేణి లో ఖాళీగా ఉన్న క్వార్టర్ లను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలి ,విధి నిర్వహణలో కాంటాక్ట్ కార్మికులు గాయాలు పాలైతే వారు కోలుకునే వరకు మెరుగైన వైద్యంతోపాటు వేతనం చెల్లించాలి, బెల్ట్ క్లీనింగ్ కాంటాక్ట్ కార్మికులను, భారీ యంత్రాల ట్రాక్ క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులను సెమీ స్కిల్డ్ వర్కర్లుగా గుర్తించాలి, ఓబి వర్కర్లకు సెంట్రల్ జిఓ ప్రకారం వేతనాలు చెల్లించాలి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి , ప్రైవేటు కన్వినెన్స్ వాహన డ్రైవర్లకు సి ఎం పి ఎఫ్ తప్పకుండా అమలు చేయాలి, సింగరేణి భూ నిర్వాసితులకు స్థానికులకు కాంట్రాక్ట్ కార్మికులుగా ఉపాధి కల్పించాలనే సర్క్యులర్ ఖచ్చితంగా అమలు చేయాలి , ఈ సంవత్సరం మార్చి వరకు సి ఎం పి ఎఫ్ జమ వివరాల పాస్ బుక్ లు అందజేయాలి ,సివిల్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న మెషిన్ మేస్త్రీలను కార్పెంటర్లను, ప్లంబర్ మేస్త్రీలను పంపు ఆపరేటర్లను స్కిల్ వర్కర్లుగా గుర్తించాలి. సింగరేణి సంస్థకు ఇరవై నాలుగు-ఐదు సంవత్సరానికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కార్మికులతో మమేకమై వారిని ఎంతగానో ప్రోత్సహించి బొగ్గు ఉత్పత్తి లక్ష్యసాధనకు ఎంతగానో కృషిచేసిన బలరాం దార్శనికతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మి నరసయ్య, రావులపల్లి ముత్తమ్మ, సీత, కలమ్మ, కళావతి, పాయం రేణుక, వెంకట రమణ, తులసి, శైలజ, రాజేశ్వరి, వసంత, ప్రదీప్, ధనుష్ వంశీ కిరణ్, శ్రావణ్, జగదీష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు.

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్),ఏప్రిల్ 07,**కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం లో సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సును సింగరేణి మెడికల్, హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం.షాలేం రాజు అధ్యక్షతన కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ ఎం పరశురాములు సమక్షం లో కొత్తగూడెం ఏరియాలోని జిఎం కార్యాలయ సిబ్బందికి డాక్టర్ డి . లలిత, హెల్త్ ఆఫీసర్, మెయిన్ హాస్పిటల్ తో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరు వారి వారి వ్యక్తిగత జీవితాలలో మంచి ఆరోగ్య అలవాట్లను అలవర్చుకోవాలని అన్నారు, అలాగే శారీరక శ్రమ అనగా వ్యాయామం తప్పనిసరిగా వారి వెసులుబాటును బట్టి ఉదయం, సాయంత్రం సమయాన్ని కేటాయించాలని తెలియజేశారు.

డాక్టర్ డి.లలిత, హెల్త్ ఆఫీసర్, మెయిన్ హాస్పిటల్ మాట్లాడుతూ ఈ సంవత్సరం యొక్క ప్రపంచ ఆరోగ్య దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం "ఆరోగ్యకరమైన ప్రారంభం, ఆశాజనక భవిష్యత్తు ", అని అనగా తల్లి మరియు నవజాత శిశువుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని, ఈ సందర్భంగా కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు, ఇతర ఉద్యోగులకు ప్రతి ఒక్కరూ వారి వారి వ్యక్తిగత జీవితాలలో తప్పనిసరిగా వారి ఆరోగ్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని మరి ముఖ్యంగా మహిళా ఉద్యోగులు ప్రసూతి సమయాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ఆహారపు అలవాట్లను, పాటించవలసిన వ్యాయామాలను వివరించారు అలాగే చిన్నపిల్లల మరణాల రేటు ను పరిశీలిస్తే ఎక్కువ శాతం 28 రోజుల లోపు వయస్సు గల శిశువుల మరణాలే ఎక్కువగా ఉన్నాయని కాబట్టి ఆ సమయాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ ప్రతి ఒక్కరికి ఈ విషయాలపై అవగాహన ఉండాలని హాజరైన ఉద్యోగులకు అధికారులకు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజుతో పాటు కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఫిట్ సెక్రెటరీ సిహెచ్. సాగర్, ఏఐటియుసి ఫిట్ సెక్రెటరీ కే.సౌజన్య, ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) బి.శివ కేశవరావు, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహన్, ఎస్ఓఎం ఎన్విరాన్మెంట్ తోట సత్య నారాయణ, ఇంచార్జ్ పర్చేస్ బి. మాధవ్, ఇంచార్జ్ క్వాలిటీ మదన్మోహన్, డాక్టర్ ఎం. పరశురాములు, మెడికల్ సూపర్డెంట్, డాక్టర్ డి.లలిత, హెల్త్ ఆఫీసర్, ఏరియా ఎస్టేట్స్ ఆఫీసర్ బి. తౌరియా మరియు జిఎం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణ ఉత్సవంలో అన్నదానం, అన్నదాత కాంగ్రెస్ యూత్ నాయకుడు శ్రీకాంత్





**ఏప్రిల్ 07 ( సీ కే న్యూస్)చేగుంట :** చేగుంట మండల్ పులిమామిడి గ్రామంలో గుట్ట రామ స్వామి కళ్యాణ మహోత్సవంలో చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ యూత్ యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్, పులిమామిడి గ్రామంలో వెలసిన సీతారామ మందిరం సీతారాముల కల్యాణోత్సవానికి విచ్చేస్తున్న, భక్తులకు, ఇబ్బంది కలగకుండా, ఆపద్బాంధవుడులా అన్నదాన కార్యక్రమనీ నిర్వహించారు,ఆలయ కమిటీ సభ్యులు, వారికి శాలువాతో సత్కరించారు, ఇలాంటి సేవలు ముందుండి, చేస్తూ మరియు మందిరాలకే కాకుండా ఆపదలో ఉన్న వారికి, కూడా ఒక పెద్ద అన్నల ఉండి, సేవలు అందించాలని, వారికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో తోయటి రాధాకృష్ణ.మహంకాళి రమేష్.కుర్మా కుమార్. గొర్రె రాజ నర్స్. కురుమ ఎల్లం. కురుమ బాలమల్లు. మద్దూరీ దశరథం. కొమ్ము ఎల్లం. కొమ్ము పోచయ్య. మాందాపురం మల్లేశం. రాజు. అనిల్.. మధు, తదితరులు పాల్గొన్నారు.

## కే హెచ్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల సంచుల పంపిణీ.



**సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్ :**
యాదాద్రి భువనగిరి:- జిల్లా ఆత్మకూరు (యం) మండల కేంద్రంలో ప్రతి సోమవారం జరిగే సంతలో కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత బీఆరెఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ కొప్పుల హరీదీప్ రెడ్డి గారి సహకారంతో నిత్యవసర సరుకులు తీసుకపోవుటకు వాడుకునే సంచులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బీఆరెస్సి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, ఆత్మకూరు బీఆరెస్సి పట్టణ అధ్యక్షులు గడ్డం సతీష్ గౌడ్, కదిరె నవీన్, కొరటికల్ గ్రామ శాఖ అధ్యక్షులు నరకుడు బిందెల సైదులు, పంజాల రాజు, కట్టెకోల నర్సింహ, బండ కృష్ణ యాదవ్, కూరెళ్ళ వినయ్, మాద మచ్చగిరి గౌడ్, మాద నరేష్ గౌడ్,మహ్మద్ యూనుస్,ఎలిమినేటి మచ్చగిరి, కొమరాజుల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 07,**భారతీయ జనతా పార్టీ (బీజేపీ) 45 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భద్రాచలం బస్టాండ్ వద్ద స్టేట్ కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుంజా ధర్మా మాట్లాడుతూ, "1980 ఏప్రిల్ 6న అటల్ బిహారీ వాజపేయి అధ్యక్షతన స్థాపితమైన బీజేపీ పార్టీ భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీక అని, గత నాలుగు దశాబ్దాలలో పార్టీ ప్రజల విశ్వాసాన్ని సంపాదించి, దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించింది" అన్నారు.
ప్రస్తుతం భారత రాజకీయ రంగంలో అత్యంత శక్తివంతమైన పార్టీగా నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం, విశ్వాసం అభివృద్ధి సుదీర్ఘ దృష్టి అనే నినాదంతో దేశాన్ని అంతర్జాతీయ స్థాయిలో మరింత శక్తివంతంగా నిలపాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నదని అన్నారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పరిపాలనా విజయాలు, సామాజిక సేవా కార్యక్రమాలు, మరియు పార్టీ సిద్ధాంతాలపై అవగాహన పెంపొందించేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని, ముఖ్యంగా యువతను దేశ నిర్మాణంలో భాగస్వాములుగా చేయడం లక్ష్యంగా సమావేశాలు, ర్యాలీలు, రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడదవోలు నాగబాబు, సీనియర్ నాయకులు ములిశెట్టి రాంమోహన్ రావు, ఆవుల సుబ్బారావు, %ఎష్ట్ర%.వెంకన్న, సోషల్ మీడియా డివిజన్ కన్వీనర్ సత్యనారాయణ, మహిళా మోర్చా నాయకురాలు కోటేశ్వరి, సమీర, శ్రీహరి, ఉపేంద్ర, పానిపూరీ శ్రీనివాస్, టైలర్ శ్రీనివాస్, బీజేవైఎమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, టౌన్ ప్రెసిడెంట్ సాయి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల జారీలో ప్రభుత్వ వైఖరి సరికాదు

- ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు
- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్




**సి కె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** రేషన్ కార్డు ల జారీలో ప్రభుత్వ వైఖరి సరి కాదని అనేక మంది అర్హులకు రేషన్ కార్డులు రాకుండా చేసే ప్రయత్నం జరుగుతుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ఆరోపించారు. రకరకాల కారణాలతో రేషన్ కార్డులను అడ్డుకునే ప్రయత్నం జరుగుతుందన్నారు. సిపిఐ జిల్లా కౌన్సిల్ నగర సమితి సభ్యుల సమావేశం సోమవారం స్థానిక గిరిప్రసాద్ భవన్ లో జరిగింది. సిపిఐ నగర కార్యదర్శి ఎస్కె జానిమియా అధ్యక్షతన జరిగిన సభలో సురేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం దశాబ్ద కాలం పాటు రేషన్కార్డులను ఇవ్వలేదని ఆయన తెలిపారు. ఇప్పుడు రేషన్కార్డుల ప్రక్రియను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేయడం అభినందనీయమే అయిన కార్లు, ఇతర వాహనాలు ఉన్నాయని రేషన్ కార్డులను అధికారులు నిలుపుదల చేయాలని చూస్తున్నారని మారిన పరిస్థితుల్లో కార్లు బతుకు దెరువుగా మారాయన్న వాస్తవాన్ని గుర్తించాలని సురేష్ సూచించారు. నగరంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమన్నారు. ఇటీవల కాలంలో ఖమ్మంనగర జనాభా గణనీయంగా పెరిగిందని పెరిగిన జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన జరగాలని ఆయన కోరారు. ముఖ్యంగా వేసవిని దృష్టిలో ఉంచుకుని నీటి ఎద్దడి లేకుండా చూడాలని సురేష్ కోరారు. ఈ నెల 10వ తేదీన దివంగత సిపిఐ నేత, మాజీ శాసన సభ్యులు మహ్మద్ రజబ్లీ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలని కార్యకర్తలకు సురేష్ పిలుపు -నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, కొండపర్తి గోవిందరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, కార్పొరేటర్ బిజి క్లెమెంట్, పోటు కళావతి, మహ్మద్ సలాం, మిడికంటి వెంకటరెడ్డి, సిహెచ్ సీతామహాలక్ష్మి, మేకల శ్రీనివాస్, పగడాల మల్లేష్, ప్రజా సంఘాల బాధ్యులు గాదె లక్ష్మి నారాయణ, తాటి నిర్మల, యడ్లపల్లి -శంకరయ్య, యానాలి సాంబశివరెడ్డి, జ్వాల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటి విద్యార్థులను అభినందించిన మండల విద్య అధికారి ...



**సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 7 ...**స్థానిక వలిగొండ మండలం లోని గాయత్రి హై స్కూల్ నందు ఐఐటీ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు .ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన వలిగొండలో మండల %వీజూ% భాస్కర్ మాట్లాడుతూ ఒకప్పుడు ఐఐటి అనేది పట్టణాలకు, టౌన్ లకు మాత్రమే పరిమితమై చాలా వ్యయంతో కూడుకున్న చదువుగా ఉండేది. ఇప్పుడు దానిని మండల స్థాయికి తీసుకొచ్చిన ఘనత గాయత్రి పాఠశాల దక్కింది అని కొనియాడారు. రానున్న రోజుల్లో పోటీ ప్రపంచానికి తట్టుకొని నిలబడేటట్లు విద్యార్థులకు ఐఐటి ఎంతో సహాయపడుతుంది అన్నారు.
ఇట్టి కార్యక్రమంలో గాయత్రి హై స్కూల్ చైర్మన్ తౌటమ్ నరహరి ,వైస్ చైర్మన్ పనుమట్టి మురళీధర్ రెడ్డి, కరస్పాండెంట్ భీమిడి యాదిరెడ్డి ,వైస్ ప్రిన్సిపల్ కొంతం బిక్షపతి ,ఆర్గనైజింగ్ సెక్రటరీ పాలకూర వెంకటేశం, ప్రిన్సిపల్ అనురాధ ,ఐఐటీ ఉపాధ్యాయులు ముత్యాల స్వామి ,సాయి తేజ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు

## పేదవాడి ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్టాత్మక నిర్ణయం "సన్న బియ్యం పంపిణీ"



గ్రామంలో ప్రజలతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే డా.మురళీ నాయక్...

**సి కె న్యూస్ ప్రతినిధి:**మహబూబాబాద్ శాసనసభ్యులు డా. భూక్యా మురళీ నాయక్ , రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు కంకర అయ్యప్ప రెడ్డి మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అనంతరం గ్రామంలో రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యం తో గార్లపాటి శ్రీనివాస్ - మంగమ్మ ఇంట్లో లో ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ , డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి ,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు కంకర అయ్యప్ప రెడ్డి గ్రామస్తులతో కలిసి భోజనం చేశారు.
ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ... ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపయోగపడుతుందని, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమని,పేద ప్రజలు ఆకలితో బాధపడకుండా పోషకాహారాన్ని పొందాలన్నదే ఈ పథక ప్రధాన ఉద్దేశమని వివరించారు.
సన్న బియ్యం అమలులో ఎలాంటి ఇబ్బందులు లేని విధంగా చర్యలు తీసుకోవాలని, పంపిణీ వ్యవస్థలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.
అనంతరం గ్రామ రేషన్ కార్డు లబ్ధిదారులు మాట్లాడుతూ... ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం, ఎమ్మెల్యే, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు తమతో భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇంతకు ముందు కిరాణా దుకాణాలలో సన్న బియ్యం కొనుగోలు చేసేవారని, ఇప్పుడు ఖరీదు చేసే అవసరం లేకుండా ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు .
ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ సాయి, మాజీ వార్డ్ కౌన్సిలర్ కోడి శ్రీను,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి జిలుగుల భాస్కర్ యాదవ్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నునావత్ రాజేష్ నాయక్, ఎన్ ఎస్ యూ ఐ టౌన్ ప్రెసిడెంట్ చంటి, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మల్కాజ్గిరి బార్ అసోసియేషన్ కోశాధికారిగా మురళి నాయక్ విజయం



రవి రాజ్ రాథోడ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :**మల్కాజ్గిరి బార్ అసోసియేషన్ కోశాధికారిగా మురళి నాయక్ విజయం సాధించారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది, సామాజిక కార్యకర్త రవి రాజ్ రాథోడ్ ఆధ్వర్యంలో మురళి నాయక్‌కు ఘన సన్మానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, యువకులు, ప్రముఖులు పాల్గొన్నారు. తన గెలుపు సందర్భంగా మురళి నాయక్ మద్దతుదారులకు.ధన్యవాదాలు తెలియజేశారు. "నా విజయం న్యాయవాద వృత్తికి సేవ చేయాలనే సంకల్పాన్ని మరింత బలపరిచింది. న్యాయవాదుల సంక్షేమం కోసం కృషి చేస్తాను" అని ఆయన అన్నారు.రవి రాజ్ రాథోడ్ మాట్లాడుతూ, "మురళి నాయక్ సమర్థ నాయకత్వం కలిగిన వ్యక్తి. న్యాయవాదుల హక్కులను పరిరక్షించేందుకు, వారి అభివృద్ధికి ఆయన కృషి చేస్తారని నమ్మకం ఉంది" అని అన్నారు.ఈ సందర్భంగా మురళి నాయక్‌ను శాలువాతో సత్కరించి, ప్రత్యేక స్మారకాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జరుపల హరి, రాజు నాయక్, కే బాబురావు, కే సోను, కే అక్షయ్, జరుపల సిరి, లూనావత్ సాగర్, డి లింగ,తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుడు పరంజ్యోతి, ఆర్థిక సాయం



**ఏప్రిల్ 07 (సీ కే న్యూస్) చేగుంట:**
చేగుంట మండల కేంద్రానికి చెందిన బక్క శంకర్ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ప్రముఖ చెగుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, అయిత పరంజ్యోతి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం (5000)ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీవాసులు పుర్ర ఆగం, ఎర్ర యాదగిరి, దశరథం, పొట్టి బాబు,ఎర్ర నాగులు, మైసయ్య, దప్పు చంద్రయ్య,దుర్గ, దశరథ, హమాలీ సంఘ సభ్యులు సోమ వెంకటి, ఎల్లం,సిద్ధిరాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## అస్వస్థతకు గురైన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్

పరామర్శించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ పరామర్శ..!



**సి కె న్యూస్ ప్రతినిధి:**మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ను మాజీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్ పరామర్శించారు. హనుమకొండలో ఉన్న శంకర్ నాయక్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. అక్కడే రోహిణి హాస్పిటల్ లో వైద్య చికిత్స తీసుకుంటున్నారు, ఆయనను పరామర్శించిన సత్యవతి రాథోడ్ శంకర్ నాయక్ ఆరోగ్యం గురించి వాకబు చేశారు. చికిత్స పొందిన తర్వాత తాను ప్రస్తుతం ఆరోగ్యంగానే ఉన్నానని సత్యవతి రాథోడ్ కు శంకర్ నాయక్ చెప్పారు. తగినంత విశ్రాంతి తీసుకుని మళ్లీ కార్యక్షేత్రంలోకి రావాలని శంకర్ ను సత్యవతి రాథోడ్ కోరారు
కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ సీత మహాలక్ష్మి, మాజీ ఓ డి సి ఎం ఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, మహబూబాబాద్ మండల బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లూనావత్ అశోక్ నాయక్, మండల బి.ఆర్.ఎస్ వైస్ ప్రెసిడెంట్ గంధము ఉప్పలయ్య,మహబూబాబాద్ నియోజకవర్గ తాజా మాజీ సర్పంచులు బొబ్బ వెంకటరెడ్డి (మాదాపురం), హరి నీలవేణి నాయక్ (బలరాం తండా), రామచంద్రనాయక్,కిషన్ నాయక్ (శితుల తండా), పంజాల సాయిలు (జంగిల్ గొండ) తదితరులు పాల్గొన్నారు

## రోటరీ నగర్ మార్కెట్ ను ఫిష్ మార్కెట్ గా మార్చేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి.....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- రోటరీ నగర్ మార్కెట్ ను, శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రం పరిశీలించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధిఖమ్మం, ఏప్రిల్ -07:**
రోటరీ నగర్ మార్కెట్ ను ఫిష్ మార్కెట్ గా తీర్చిదిదేందుకు గల సాధ్యాసాధ్యాలు, అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ స్థానిక రోటరీ నగర్ మార్కెట్ ను, శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంను పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రోటరీ నగర్ మార్కెట్ ప్రస్తుతం ఖాళీగా ఉన్నందున, దీనిని ఫిష్ మార్కెట్ క్రింద వినియోగించుకునేందుకు గల సాధ్య సాధ్యాలను పరిశీలించి నివేదిక అందించాలని సూచించారు. ఫిష్ మార్కెట్ ఏర్పాటుకు ఎటువంటి మార్పులు చేయాలి అనే దానిపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

అనంతరం కలెక్టర్ శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జరుగుతున్న ఆధునీకరణ, అభివృద్ధి పనులను పరిశీలించారు. ఇంటీరియర్ మరింత ఆకర్షణీయంగా తయారు చేయడం, సౌండ్, ఆడియో వ్యవస్థను మెరుగు పర్చడం, డయాస్ ఏర్పాటు, వెనక వైపు లైటింగ్ తగ్గకుండా చర్యలు, గోడలకు ఆకర్షణీయమైన రంగులు వేయడం, సీటింగ్ అరేంజ్మెంట్స్ వంటి అంశాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు.

జిల్లా కలెక్టర్ సందర్భంగా జెడ్పి సిఇఓ దీక్షా రైనా, జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, పంచాయతీరాజ్ ఇఇ వెంకట్ రెడ్డి, డిఇ మహేష్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## మాదిగ సంక్షేమ భవన నిర్మాణ నూతన కమిటీ ఎన్నిక

- నూతన అధ్యక్షులుగా బైరిపాక జేసుదాస్ ఎన్నిక



**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక బాలాజీ నగర్ చౌరస్తాలో ఆదివారం జవహర్ నగర్ మాదిగ సంక్షేమ సంఘం నూతన కమిటీ నిర్మాణము జరిగింది నూతన కమిటీ అధ్యక్షులుగా బైరపాక జేసుదాసుచక్రవర్తి,ఉపాధ్యక్షులుగా పులిపాక తిరుపతి గౌరవ అధ్యక్షులుగా వెంపటి భాస్కర్,ప్రధాన కార్యదర్శి మొగిలిపాకపరశురాం,జాయింట్ సెక్రెటరీకొయ్యడ వెంకటేష్, ఆర్గనైజర.మహంకాళిబిక్షపతి,కలకొల్లరమేష్,ఎగ్జిక్యూటివ్ నెంబర్స్ఇలాకాంతూ చింత పరమేష్, మొదలుగున్నవారు నూతన కమిటీగా నియమితులయ్యారు ఈ సందర్భంగా మాదిగ సంక్షేమ భవన కమిటీ అధ్యక్షులు చక్రవర్తి దాసు మాట్లాడుతూ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మాదిగ రక్త బంధువుల సంక్షేమం కోసం మాదిగ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ మాదిగ సంక్షేమ భవనాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ కమిటీ అందరితో చర్చించి నియమ నిబంధన ప్రకారం మాదిగ సంక్షేమ అభివృద్ధికి పాటుపడుతూ ముందుకు వెళ్తానని సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ సలహాదారులు ఐలన్న, బూడిద వెంకటేష్, ఆనందాస్ ప్రకాష్, యాకస్వామి ,కృష్ణ, గండి నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## శివాజీ విగ్రహ ఆవిష్కరణ కరపత్రాల ఆవిష్కరణ



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**
ఆత్మకూర్ :-మండల కేంద్రంలోని శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో 13-04-2025 ఆదివారం రోజున నెలకొల్పబడనున్న శ్రీ ఛత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా యువజన మండలి అధ్యక్షులు శ్రీ కోరే మల్లేష్ గారు మాట్లాడుతూ, పౌరుషం, ఆత్మాభిమానం, భారతమాత ముద్దుబిడ్డ శివాజీ మహారాజ్ యొక్క విగ్రహాన్ని త్వరలో ఆవిష్కరించుకోవడం చాలా గౌరవంగా మరియు సంతోషంగా ఉంది అని తెలిపారు... ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున శివాజీ అభిమానులు,ప్రజా ప్రతినిధులు, అఖిలపక్ష నాయకులు,అధికారులు పత్రికా విలేకరులు మండలప్రజలు యువజన సంఘాల సభ్యులు హాజరై విజయవంతం చేయలగలరు అని కోరారు... ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్,గ్రామ పెద్దలు,యువజన మండలి సభ్యులు పాల్గొన్నారు...

## అంగన్వాడీ పిల్లలకు కంటి మరియు మానసిక పరీక్షలు



**తల్లాడ ఏప్రిల్ 7 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:**
ఆన్నారుగూడెం అంగన్వాడి 7వ మరియు 1 సెంటర్ నందు సోమవారం 0 నుంచి 6 సంవత్సరల పిల్లలకు ఆర్ బి యస్ కె డాక్టర్స్ పరీక్షలు నిర్వహించారు ప్రతి ఒక్క పిల్లలను పరీక్షించి వారి కున్న లోపాలను వారి తల్లిదండ్రలకు వివరించారు. పిల్లల బరువులను బట్టి వారి పోషణ స్థాయిని తల్లులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్ బి యస్ కె యం ఓ డాక్టర్ శిరీష దీప్తిక, కంటి వైద్య నిపుణులు డాక్టర్ రాజేశ్వర్ , మరియు జ్యోతి , తల్లాడ హెల్త్ సూపర్వైజర్ భాస్కర్ మరియు పెద్ద పుల్లయ్య , బద్రమ్మ ,ఏ యన్ ఎం విజయలక్ష్మి , అంగన్వాడీ సూపర్వైజర్ సత్యవతి , అంగన్వాడీ టీచర్స్ మీనా కుమారి, కోటేశ్వరి, సైదమ్మ, మరియు అంగన్వాడీ ఆయా ఇన్నర్స హెల్త్ వర్కర్స్ , బాలింతలు, పిల్లలు తల్లులు, పాల్గొన్నారు

# రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర

- ఎమ్మెల్యే డా.మురళీ నాయక్
- జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో డా. భూక్యా మురళీ నాయక్, డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి

**సి కె న్యూస్ ప్రతినిధి**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తోందని, రాజ్యాం గాన్ని పరిరక్షించుకునే బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్ నాయక్ అన్నారు.

నేడు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా గూడూరు మండలం కేంద్రాలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను ఎమ్మెల్యే డా.మురళీ నాయక్, డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో చేపట్టారు.

ఏఐసీసీ మరియు టీపీసీసీ పిలుపు మేరకు, గూడూరు మండల కేంద్రంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రను ఘనంగా నిర్వహించారు

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మాగాంధీ, భారత రాజ్యాంగాన్ని అపహేళన చేస్తుందని విమర్శించారు. అనంతరం రాజ్యాంగాన్ని ప్రతీ ఒక్కరు పరిరక్షించాలని ప్రతిజ్ఞ చేయించారు.

భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించే గొప్ప పత్రిక. ఇది మన దేశాన్ని ప్రజాస్వామ్య మార్గంలో ముందుకు నడిపే దీపస్తంభం.




అలాంటి రాజ్యాంగాన్ని రక్షించడం ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత" అని అన్నారు.

ఈ పాదయాత్ర ద్వారా ప్రజల్లో చైతన్యం కల్గించి, రాజ్యాంగ విలువల పట్ల అవగాహన పెంచే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టబడిందని తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా రాజ్యాంగ విలువలపై జరుగుతున్న దాడులను ఎదుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

అర్హుల ఎంపికలో అక్రమాలకు పాల్పడవద్దు ప్రభుత్వ పథకాలకు లబ్దిదారుల ఎంపిక లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అక్రమాలకు పాల్పడవద్దని ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి నీటిబిందువు - జల సింధువు " విశిష్ట కార్యక్రమం.



- సింగరేణి వ్యాప్తంగా 50 మినీ చెరువుల ఏర్పాటు, అభివృద్ధి.
- భూగర్భ జలాల పెంపుదలకు ప్రత్యేక ప్రణాళిక
- నీటి కుంటలుగా మూత పడిన ఓ.సి. సంపులు.
- ఓవర్ బర్డెన్ గుట్టల మధ్య నీటి తటాకాలు ఏర్పాటు
- ఎండకాలంలో కూడా సింగరేణి ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించే ప్రయత్నం.
- రెండు కిలోమీటర్ల పరిధిలో సహజ చెరువులు, కుంటల్లో నీటి నిల్వకు చర్యలు.
- జీవావరణ వృద్ధికి, జలచరాలు, పశుపక్ష్యాదుల పెరుగుదలకు ఊతం.
- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 07,**పర్యావరణహిత మైనింగ్ ను పాటిస్తూ, కోట్లాది మొక్కలను నాటి దేశవ్యాప్తంగా మంచి పేరు తెచ్చుకున్న సింగరేణి సంస్థ, తాజాగా సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాల అభివృద్ధికి
"సింగరేణి నీటిబింధువు - జల సింధువు" అనే నినాదంతో ఒక విశిష్ట పరాయవరణహిత, ప్రజోపయోగ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించింది. సకల జీవరాసులకు, పంటలకు ప్రాణప్రదమైన నీటి విలువను గుర్తిస్తూ, మైనింగ్ ప్రాంతంలోనూ, ప్రాంతానికి వెలుపల రెండు కిలోమీటర్ల పరిధిలోను 50 మినీ చెరువులను ఏర్పాటు చేయాలని, ప్రస్తుత చెరువులలో పూడికతీత పనులు చేపట్టాలని నిర్ణయించింది.

ఈ మేరకు సోమవారం నిర్వహించిన వీడియో సమీక్ష సమావేశంలో సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ ఏరియాఅ జీఎం లతో, అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జలవనురుల వృద్ధికి కొన్ని మార్గదర్శకాలను ఖరారు చేశారు.

ఈ సందర్భంగాఛైర్మన్ శ్రీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాలను పెంచడం కోసం, సమీప గ్రామాల ప్రజలకు ఎండాకాలం లో సైతం స్వచ్ఛమైన తాగునీరు అందించడం కోసం, ప్రతి నీటిబొట్టును సద్వినియోగం చేసే చర్యల్లో భాగంగా నీటి బిందువు-జలసింధువు అని నినాదంతో జల వనరుల పెంపుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. సింగరేణి చేపట్టనున్న చర్యల వల్ల సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయని, తాగునీరు ,సాగునీటి అవసరాలకు కూడా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో భూగర్భ జలాల పెంపుదలకు తీసుకోవలసిన చర్యలపై చర్చించి ప్రాథమికంగా కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు

సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో ఇప్పటికే బొగ్గు తవ్వగా ఏర్పడిన ఖాళీ సంపుల్లో నీటి శాతాన్ని పెంచాలని, తద్వారా సమీప ప్రాంతాల్లో వాటర్ టేబుల్ (నీటిఫలకం) ను వృద్ధి చేయాలని నిర్ణయించారు.? ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ దంపుల మధ్య ఏర్పడే లోతట్టు ఖాళీ ప్రదేశాలను ఇకపై చిన్నపాటి నీటి తటాకాలుగా తీర్చిదిద్దాలని, వీటిని వర్షపు నీటితో, లేదా ఓపెన్ కాస్ట్ నుండి బయటకు పంపించే నీటితో నింపాలని భావిస్తున్నారు. పైవిధంగా ఏర్పాటు చేసిన జల వనరు కేంద్రాల లోనికి నీరు చేరడానికి, చేరిన నీరు బయటకు పంపించి సద్వినియోగం చేయడానికి కొన్ని సివిల్ నిర్మాణపు పనులు కూడా శాఖాపరంగాచేపట్టాలని నిర్ణయించారు.

అలాగే సింగరేణి గని ప్రాంతాలకు వెలుపల 2 కిలోమీటర్ల పరిధిలో ఉన్న తరాల నాటి చెరువులు, కుంటలను కూడా అభివృద్ధి చేయాలని, వాటిలో ఎక్కువ నీరు నిలువ ఉంచేందుకు పూడిక తీయడం వంటి పనులు కూడా చేపట్టాలని నిర్ణయించారు. ఇందుకు స్థానిక గ్రామపంచాయతీలు, స్థానిక సంస్థల అంగీకారాన్ని పొంది, ఈ పనుల్లో స్థానికులు పాల్గొనేలా చూడాలని కూడా నిర్ణయించారు.

పై చర్యల వల్ల సింగరేణి ప్రాంతంలో భూమి లోపల నీటి ఫలకం పెరిగి జలవనరులు వృద్ధి చెందుతాయని, ఈ నీటిని తాగునీరు, సాగునీటికి కూడా వినియోగించేలా జాగ్రత్తలు తీసుకోవాలని యోచిస్తున్నారు. ఈ తటాకాలు కేవలం జల వనరుల పెంపుదలకు మాత్రమే కాక ఆ ప్రాంత జీవావరణ పరిరక్షణ కూడా ఉపయోగపడతాయని, వీటిలో చేపలు, కప్పలు వంటి జలచరాలను కూడా వృద్ధి చేయవచ్చు అని భావిస్తున్నారు.

సింగరేణి ఏర్పాటు చేయనున్న ఈ జల వనరుల కేంద్రాల లోని నీటిని శాస్త్రీయంగా ఎప్పటికప్పుడు పరీక్షిస్తూ నాణ్యత పెంపుదలకు చర్యలు తీసుకోవాలని కూడా నిర్ణయించారు.

కేంద్ర ప్రభుత్వ పర్యావరణ శాఖ వారి సూచన మేరకు సింగరేణి సంస్థ ఈ భారీ పర్యావరణహిత పథకాన్ని అమలు చేయటానికి ప్రణాళికలు సిద్ధం చేస్తుంది.? ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు (పా, పి అండ్ పి), హైదరాబాద్ కార్యాలయం నుండి ఈడీ (కోల్ మూమెంట్) ఎస్ డి ఎం.సుభానీ, ఫారెస్ట్ అడ్వైసర్ మోహన్ పరిగెన్ పాల్గొన్నారు.

# రైతులకు సాగు లాభాలు పెంచడమే లక్ష్యంగా పని చేయాలి.....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- పంటల మార్పిడి విధానం అమలుపై రైతులు దృష్టి సారించాలి
- రైతులలో నమ్మకం కలిగించేలా అధికార యంత్రాగం, సిబ్బంది క్షేత్రస్థాయిలో పని చేయాలి
- లంకాసాగర్ ప్రాజెక్ట్ కట్టపై బైక్ పై ప్రయాణించి క్షేత్రస్థాయిలో నీటి లెవల్స్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం / పెనుబల్లి, ఏప్రిల్ - 07:**
రైతులకు ఎలాంటి వాతావరణ పరిస్థితుల ప్రభావం వలన ఇబ్బందులు కలుగకుండా పంటకు లాభాలు పెంచడమే లక్ష్యంగా యంత్రాంగం సమన్వయంతో ముందస్తు కార్యచరణ చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

సోమవారం జిల్లా కలెక్టర్, పెనుబల్లి మండలంలో పర్యటించారు. పెనుబల్లి మండలం అడవిమల్లెల గ్రామంలోని లంకాసాగర్ చిన్న తరహా ప్రాజెక్ట్ ను రైతులు, అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.

లంకాసాగర్ ప్రాజెక్ట్ కట్టపై కలెక్టర్, బైక్ పై ప్రయాణించి క్షేత్రస్థాయిలో నీటి లెవల్స్ ను పర్యవేక్షించారు. రైతులతో కలెక్టర్ ముచ్చటిస్తూ వాస్తవ పరిస్థితులను, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ కట్టిన తర్వాత ఇంతవరకు సిల్ట్ తొలగించలేదని సిల్ట్ తొలగిస్తే వాటర్ స్టోరేజ్ పెరుగుతుందని రైతులు కలెక్టర్ కు వివరించారు. లంకాసాగర్ ప్రాజెక్టు ప్రతిపాదనలు తనకు పంపాలని ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ అదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు పంట మార్పిడి పద్దతిని అలవార్చుకోవాలని లాభాలు వచ్చే పంటలపై దృష్టి సారించాలన్నారు. లంకాసాగర్ ప్రాజెక్ట్ వద్ద టూరిజం అభివృద్ధి కి సాధ్యాసాధ్యాలు అంచనా వేస్తామని తెలిపారు.

వాతావరణంలో మార్పుల కారణంగా వేసిన పంట వలన రైతులు నష్టపోతున్నారని, రైతులు ఏ పంట పండించాలనే అంశంపై విస్తృతంగా చర్చ పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. వరిపై రైతులు అధికంగా ఆధారపడటం మంచిది కాదని అన్నారు. ప్రత్యామ్నాయ పంటలపై రైతులు అవగాహన కల్గి ఉండాలని, పంటల మార్పిడి పై అవసరమైన సహాయ, సహకారాలు, జిల్లా అధికారులు అందిస్తారని కలెక్టర్ భరోసా ఇచ్చారు.

గతంలో సంవత్సరానికి ఎకరానికి వరిపై లాభం వచ్చేదని, ప్రస్తుతం 20 వేల రూపాయల లాభం రాకపోయినా అదే పంటను కొనసాగిస్తున్నారని అన్నారు. ఆయిల్ పామ్, కూరగాయలు, డ్రాగన్ ఫ్రూట్ వంటి ఇతర లాభసాటి పంటల సాగు వైపు రైతులు దృష్టి పెట్టాలని అన్నారు.

రైతులతో వ్యవసాయ విస్తరణ అధికారులు, ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది రెగ్యులర్ గా ఇంటరాక్ట్ అవుతూ ప్రత్యామ్నాయ పంటలపై సమాచారం అందిస్తూ వారిలో నమ్మకం పెంచాలని కలెక్టర్ సూచించారు.

ఆధునికతను రైతుల వరకు చేర్చేందుకు కృషి చేయాలని అన్నారు. రైతుల దృష్టి కోణంలో పరిశోధనలు జరగాలని కలెక్టర్ తెలిపారు.

నూతన సాగు పద్ధతులు మొదటి పెద్ద రైతుల ద్వారా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు క్షేత్ర స్థాయిలో చూపించి నమ్మకం కలిగించాలని అన్నారు. ల్యాబ్ టు ల్యాండ్ విధానం అమలుపై దృష్టి సారించాలని అన్నారు.

మన రాష్ట్రంలో ప్రభుత్వాలు రైతులకు ఆధునిక సాగు పద్ధతులు అందించాలనే లక్ష్యంతో వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించిందని, రైతు వేదికల నిర్మాణం, రైతు నేస్తం వంటి కార్యక్రమాలను అమలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. రైతు నాయకులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ముందుండి సాగు పద్ధతులపై మార్పు తీసుకొని రావాలని అన్నారు.

నీటి పారుదల, విద్యుత్తు, రెవిన్యూ, వ్యవసాయ, హార్టికల్చర్ అధికారులు సమన్వయంతో పని చేస్తేనే మంచి ఫలితాలు సాధ్యం అవుతాయని అన్నారు. సమన్వయంతో పనిచేయడం వల్ల ఖమ్మం జిల్లాలో ఎకరం పంట కూడా ఎండిపోకుండా ఉందని అన్నారు. రైతులకు క్షేత్ర స్థాయిలో సాగు లాభాలు పెంచడమే లక్ష్యంగా మనమందరం పని చేయాలని అన్నారు. ప్రస్తుతం మనకు యువత వ్యవసాయ రంగంలోకి రావడం లేదని, భవిష్యత్తులో దేశ ఆహార భద్రత మరోసారి ముప్పుకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు. రైతులు పండించిన వరి పంట విస్తీర్ణం, పంట కోతల సమయం, కొనుగోలు కేంద్రాలకు ఎప్పుడు పంటలు తీసుకుని వస్తారనే అంశం వ్యవసాయ శాఖ ప్రణాళిక బద్ధంగా షెడ్యూల్ చేయాలని అన్నారు. సన్న రకం, దొడ్డు రకం దాన్యం కొనుగోలుకు వేర్వేరు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వచ్చే ధాన్యం అంచనా ప్రకారం అవసరమైన వెయింగ్, తేమ ఏర్పాటు చేశామని తెలిపారు. వేయింగ్ యంత్రాలను, తేమ యంత్రాల పని తీరు , త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

కోతుల సమస్యలు ఉన్నాయని రైతులు తెలుపగా, అటవీశాఖ ఆధ్వర్యంలో అడవిలో పండ్ల చెట్ల పెంపకం చేపట్టారని 3 ఏండ్లలో వాటిని అడవిలోకి వాపస్ పంపే ప్రక్రియ చెప్పడతామని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమం లో కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, తహసీల్దార్ గంటా ప్రతాప్, ఎంపిడిఒ అన్నపూర్ణ, సంబంధిత తదితరులు పాల్గొన్నారు.



# వైద్య సిబ్బంది సేవా దృక్పథంతో పని చేయాలి....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రజలకు వేగవంతంగా మెరుగైన వైద్యసేవలు అందించాలి
- గ్రామాలలో సాధారణ కాన్పులను ప్రోత్సహించేందుకు గర్భిణులకు అవగాహన కల్పించాలి
- లంకాసాగర్ ప్రాథమిక ఆర్యోగ్య కేంద్రంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -07:**ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజల పట్ల సేవా దృక్పథంతో పని చేసి, ప్రభుత్వ వైద్య సేవల పట్ల విశ్వాసం కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

సోమవారం పెనుబల్లి మండలం లంకాసాగర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఆసుపత్రిలో మందుల నిల్వలు, సాధారణ ప్రాథమిక వైద్యసేవలు, గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ల్యాబ్, ఆసుపత్రి నిర్వహణ మొదలగు వివిధ అంశాలను కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది ప్రవర్తన విధానం మరింత మెరుగ్గా ఉండాలని, మనం ప్రజలకు సేవ చేయడం కోసం ఉన్నామనే ఆలోచనా విధానంతో పని చేయాలని, పేషెంట్లతో మర్యాదగా ప్రవర్తించడం, సేవా దృక్పథంతో పని చేయడం వైద్య శాఖలో చాలా అవసరమని అన్నారు.

ఆసుపత్రి సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడానికి వీలు లేదని, ఆసుపత్రి సిబ్బంది సకాలంలో హాజరు కావాలని అన్నారు. ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల గురించి, ఎన్ని సాధారణ, సిజేరియన్ ఆపరేషన్లను చేసింది అడిగి తెలుసుకున్నారు. సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని, ఈ దిశగా మొదటి నుండే గర్భిణిలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని, ప్రసవం దగ్గరికి వచ్చిన గర్భిణీ మహిళను ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేయాలని అన్నారు.

మందుల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేసుకొని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఎక్కడా మందుల కొరత ఉండటానికి వీల్లేదని అన్నారు.

ల్యాబరేటరీ పరిశీలించి, ఎన్ని రకాల పరీక్షలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు. ల్యాబరేటరీ లో పరీక్షలకు కావాల్సిన పరికరాలు, మందుల లభ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. టేలీమానస్ నిర్వహణ గురించి, ఆసుపత్రిలో సౌకర్యాలు, సమస్యల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్, వేంసూరు మండల తహసీల్దార్ గంటా ప్రతాప్, వైద్యాధికారులు డా. కిరణ్ కుమార్, పూలమ్మ, సుగుణదేవి, వాసు, నిర్మల కుమారి, కృష్ణవేణి, శ్రీను సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు పట్టుదలతో చదివితే ఏదైనా సాధించవచ్చు..

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ప్రతి విద్యార్థి ఆంగ్ల భాషపై పట్టు సాధించేందుకు కృషి చేయాలి**

**విద్యార్థులు పుస్తకాలు చదవడం దినచర్యగా అలవర్చుకోవాలి**

**వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు ఆంగ్లభాష గ్రామర్ మెళుకువలు నేర్పించిన జిల్లా కలెక్టర్**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -07**
విద్యార్థులు పుస్తకాలు చదవడం దినచర్యగా అలవర్చుకోని, బాగా చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

వైరా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సోమవారం కలెక్టర్ సందర్శించారు. పాఠశాల ఆవరణ, గ్రౌండ్, లైబ్రరీ, టాయిలెట్స్, త్రాగునీరు, కిచెన్ షెడ్ లను పరిశీలించారు. పాఠశాల ఆవరణలో చెత్త, శిథిలాల వ్యర్థాలు ఏమిటని ప్రధానోప్యాయుని ప్రశ్నించారు. పాఠశాల ఆవరణ ఎప్పుడు శుభ్రంగా ఉంచాలని, పాఠశాల పక్కన ఉన్న గ్రౌండ్ లోని పిచ్చి మొక్కలను తొలగించి, స్థలం చదును చేసి వాడుకలోకీ తీసుకొని రావాలని సూచించారు. ఇంత సువిశాలమైన గ్రౌండ్ ఉందని, దీనిలో ఫుట్ బాల్, క్రికెట్, బ్యాడ్మింటన్ కోర్టులను ఏర్పాటు చేసి క్రీడలను పిల్లలకు అందుబాటులో తేవాలని అధికారులను ఆదేశించారు.

ఆనతరం తరగతి గదిలోకి వెళ్లిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి బుక్ ని తీసుకొని విద్యార్థులను ఇంగ్లీష్ పాఠం చదవమని అడిగి ఇంగ్గీష్ పదాల ఉచ్చారణలో గ్రామర్ మెళుకువలు నేర్పించారు. పలువురు విద్యార్థులని మీరు భవిష్యత్తులో ఏం కావాలనుకుంటున్నారు అని అడిగారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ... భారతదేశం ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుందని పెద్ద పెద్ద ప్రయోగాలతో ముందుకు పోతుందని తెలిపారు. విద్యార్థులకు ఏమైనా ఇబ్బంది కలిగిన చెడు ప్రవర్తన వ్యక్తులు కనిపించిన చెప్పాలని అన్నారు. చెడు వద్దు చదువే ముద్దు అని విద్యార్దులకు ఉద్భోదించారు. ప్రభుత్వ పాఠశాలలో మంచి బోధన అందించే అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు.



వేసవికాలంలో ఖమ్మంలో కోడింగ్ సిస్టం ఏర్పాటు చేసి 50 కంప్యూటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, సమ్మర్ క్యాంపులో ఈ కోడింగ్ సిస్టంలో విద్యార్థులకు కంప్యూటర్ నాలెడ్జ్ పెంచడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వరరావు, వైరా తహసిల్దార్ శ్రీనివాసరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను వెంటనే పరిష్కరించాలి.....

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**పెండింగ్ ప్రజావాణి అర్జీలను వెంటనే డిస్పోజ్ చేయాలి**

**ప్రతి శుక్రవారం ప్రజావాణి అర్జీల పరిష్కారంపై సమీక్ష**

**ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -07:**
ప్రజలు సమర్పించిన అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన చీకటి శ్రీను తమ భూమి, బావి సీతారామ ప్రాజెక్టు పాలేరు లింక్ కేనాల్ క్రింద పోయాయని, బావికి సంబంధించిన పరిహారం సొమ్ము జమ కావడం లేదని, వీటిని ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు రాస్తూ, పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

చింతకాని మండలం కొదుమూరు గ్రామానికి చెందిన తాళ్లూరి వెంగళరావు గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 112/ఏ లో 5 ఎకరాలలో మూడు ఎకరాల్లో గ్రీన్ హైవేకు వెళ్లాయని, తమ భూములకు అవసరమైన సర్వీస్ రోడ్డును వెంటనే నిర్మించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, చింతకాని మండల తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఖమ్మం పట్టణానికి చెందిన షేక్ బడే సాహేబ్ తాను దివ్యాంగుడినని, తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం అర్బన్ మండల తహసిల్దార్ కు రాస్తూ విచారించి చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఖమ్మం రాధాకృష్ణ నగర్ కు చెందిన జాస్తి చంద్రశేఖర్ డ్రైనేజ్ కాలుష్య నీరుతో తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, డ్రైనేజ్ కెనాల్ సరి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టరేట్, అదనపు కలెక్టర్ కార్యాలయాల నుంచి వచ్చిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల గురించి నివేదిక అందించాలని సూచించారు. ఇక నుంచి ప్రతి శుక్రవారం ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష ఉంటుందని అన్నారు.

ప్రజావాణిలో మనకు వచ్చే దరఖాస్తులు మన పరిధిలో ఉంటే తప్పనిసరిగా పరిష్కరించాలని, ప్రభుత్వ నిర్ణయం, మార్గదర్శకాలపై స్పష్టత లేని పక్షంలో ఆ దరఖాస్తుదారులకు సరైన కారణాలు తెలుపుతూ సమాధానం రాయాలని, ప్రజలను మళ్ళీ మళ్ళీ కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని కలెక్టర్ తెలిపారు.

ప్రజావాణి ద్వారా వివిధ శాఖలకు 300 పైగా దరఖాస్తులు పంపితే 151 మాత్రమే స్పందన వచ్చిందని, ముఖ్య ప్రణాళిక అధికారి, గ్రామీణ అభివృద్ధి అధికారి, మున్సిపల్ కమీషనర్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖల వద్ద అధికంగా పెండింగ్ ఉన్నాయని, వీటిని త్వరగా పరిష్కారం చేయాలని అన్నారు. దరఖాస్తులు పెండింగ్ ఉండటానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.

ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 9న జాబ్ మేళా నిర్వహణ .... జిల్లా ఉపాధి అధికారిణి మాధవి

**అపోలో ఫార్మసీ లో 100 ఉద్యోగ ఖాళీల భర్తీకి జాబ్ మేళా నిర్వహణ**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -07:**జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం అపోలో ఫార్మసీలో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 9న (బుధవారం) ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

హైదరాబాద్, ఖమ్మంలో పని చేసే విధంగా అపోలో ఫార్మసీలో ఫార్మాసిస్ట్, ట్రైనీ ఫార్మాసిస్ట్ గా పని చేయుటకు 18-35 సంవత్సరాల వయస్సు గల డి ఫార్మసీ / బి ఫార్మసీ / ఎం ఫార్మసీ (పి.సి.ఐ.) అర్హత గలవారు, ఫార్మసీ అసిస్టెంట్, రిటైల్ ట్రైనీ అసోసియేట్ పోస్టులకు పదవ తరగతి అర్హత గల యువతీ, యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 11 వేల నుండి 25 వేల వరకు ఉంటుందని అన్నారు.మొత్తం దాదాపు 100 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో నిరుద్యోగ యువతీ, యువకులు జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ అందించాలి.....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మండల కేంద్రాలలో ప్రతి క్వార్టర్ కెరీయర్ గైడెన్స్ పై అవగాహన కల్పన
- గ్రామాలలో రీడింగ్ రూమ్స్ నిర్వహణకు ప్రణాళిక తయారు చేయాలి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -07:**
8వ తరగతి నుంచి విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి లైబ్రరీ, రీడింగ్ రూమ్స్, మా పాప- మా ఇంటి మణిదీపం, సన్న బియ్యం, తదితర వాటిపై జిల్లా అధికారులతో సమీక్షించారు.

సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థలలో చదివే పిల్లలకు కెరీయర్ గైడెన్స్ అందించేందుకు ప్రతి మూడు నెలలకు ఒకసారి మండల కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, 8వ తరగతి నుంచి విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు.

గ్రామాలలో రీడింగ్ రూమ్స్ ఏర్పాటు, వాటి నిర్వహణకు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పంచాయతీ శాఖ పరిధిలో పారిశుధ్య కార్మికులందరికీ ప్రమాద బీమా తప్పనిసరిగా చేయించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ స్టాఫ్ కు భీమా కల్పించాలని కలెక్టర్ తెలిపారు.

మా పాప- మా ఇంటి మణిదీపం కార్యక్రమం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. ఆడ పిల్లలకు పోస్టాఫీసు సుకన్య సమృద్ధి యోజన క్రింద ఖాతా ఓపెన్ చేయించాలని అన్నారు. సన్న బియ్యం లబ్దిదారులు కూడా ఆడపిల్ల పుట్టిన కుటుంబంలో ఉంటే అధికారులు వారితో భోజనం చేసి రావాలని అన్నారు.

ఈ సమావేశంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ముఖ్యమంత్రి ఇంటి ముట్టడికి ఎన్.బి.ఎం.ఐ పిలుపు

- ఎన్.బి.ఎమ్.ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్ అరెస్ట్

**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంటి ముట్టడికి ఎన్.బి.ఎం.ఐ (నేషనల్ బంజారా మిషన్ ఇండియా) రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ నాయక్ పిలుపునిచ్చారు. గిరిజన బంజారా సామాజిక వర్గానికి చెందిన శాసనసభ్యులకు మంత్రి పదవి కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు.ఈ నేపథ్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎన్.బి.ఎం.ఐ అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్ ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడికి వెళ్లేందుకు సిద్ధమవుతుండగా, తెల్లవారుజామున కీసర మండలం అహమదగూడలోని తన నివాసంలో ముందస్తుగా అరెస్టు అయ్యారు. అతడిని కీసర పోలీస్ స్టేషన్‌కు తరలించారు.బంజారా వర్గం డిమాండ్లు బంజారా సామాజిక వర్గం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 40 లక్షల జనాభాను కలిగి ఉంది. అయినప్పటికీ, ఈ వర్గానికి ప్రాతినిధ్యం కల్పించకపోవడం అన్యాయమని రవి రాజ్ రాథోడ్ తెలిపారు. "మంత్రివర్గంలో బంజారా వర్గానికి చెందిన శాసనసభ్యులకు స్థానం ఇవ్వకపోతే మా పోరాటం ఆగదు. రానున్న రోజుల్లో ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తాం," అని ఆయన హెచ్చరించారు.

పోలీసుల ముందస్తు చర్యలు రవి రాజ్ రాథోడ్ అరెస్టుతో పాటు, మరికొంత మంది నాయకులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకునే అవకాశముందని తెలుస్తోంది. ఎన్.బి.ఎం.ఐ నాయకత్వం, ప్రభుత్వం తమ డిమాండ్లను పట్టించుకోకపోతే తీవ్ర స్థాయిలో నిరసనలు చేపట్టనున్నట్లు ప్రకటించింది.

ఈ సంఘటనపై రాష్ట్రవ్యాప్తంగా బంజారా సంఘాలు, గిరిజన హక్కుల సంఘాలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యమంత్రి కార్యాలయం దీనిపై ఇంకా స్పందించలేదు. మంత్రివర్గంలో బంజారాలకు సముచిత ప్రాతినిధ్యం ఇవ్వాలనే డిమాండ్ రానున్న కాలంలో మరింత ఉధృతం కానుందని తెలియజేశారు

## ఏప్రిల్ 9న ప్రభుత్వ ఉద్యోగాలపై యువతకు అవగాహన ... ఫౌండర్ అండ్ డైరెక్టర్ అభిరామ్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -07:**
ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగాలపై యువతకు అవగాహన కల్పించే లక్ష్యంతో అభిరామ్ ఐ.ఏ.ఎస్. అకాడమీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 9న ఉదయం 9.00 గంటలకు యువతకు స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రం లో ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఫౌండర్ అండ్ డైరెక్టర్ వి. అభిరామ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ హాజరై, ప్రభుత్వ రంగంలో ఉద్యోగ అవకాశాలు, వాటి ప్రాముఖ్యతపై యువతకు సూచనలు, ప్రేరణాత్మక ఉపన్యాసం చేస్తారని తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగాలను లక్ష్యంగా చేసుకున్న విద్యార్థులకు ఇది ఒక విలువైన అవకాశమని, మరిన్ని వివరాల కోసం సెల్ నెంబర్ 9908764576 నందు సంప్రదించాలని వి. అభిరామ్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రామలింగేశ్వర దేవాలయనీకి విరాళం.....



**పెబ్బేరు ఏప్రిల్ /8 ( సి కే న్యూస్)**పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రామలింగేశ్వర దేవస్థానానికి 25 వేల రూపాయలు గుడి నిర్మాణానికి పెబ్బేరు కు చెందిన మంగరాయి బాలరాజు కుటుంబ సభ్యులు భార్య రామేశ్వరి, కుమార్తె త్రిష, కుమారుడు చరణ్ తేజ విరాళం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు మరియు శివ భక్తులు పాల్గొన్నారు...

# ఎర్ర 'యర్రా'ని కాంతి శ్రీకాంత్

- ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు సీపీఐ (ఎం) అఖిల భారత మహాసభ సైతం నివాళి : తమ్మినేని
- మధురై నుంచి ఖమ్మం చేరిన శ్రీకాంత్ భౌతికకాయం
- ప్రకాశ్ నగర్ నుంచి బైక్ ర్యాలీగా సీపీఐ (ఎం) జిల్లాకార్యాలయానికిపెద్ద ఎత్తున తరలివచ్చిన పార్టీ శ్రేణులు

**శ్రీకాంత్‌కు నివాళులు అర్పించిన సీపీఐ (ఎం) నేతలు తమ్మినేని, పోతినేని, నున్నా, మచ్చా, ఎంపీ వద్దిరాజు, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల, మాజీ ఎమ్మెల్యే సండ్ర, సీపీఐ నేతలు బాగం, దండి, కాంగ్రెస్ నేతలు దుర్గాప్రసాద్, పోట్ల, దయాకర్ రెడ్డి, మాస్ లైన్ నేత గుర్రం, టీడీపీ, ఎన్డీ, వివిధ పార్టీల నేతలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు**

సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం-





సీపీఐ (ఎం) అఖిలభారత 24వ మహాసభల ప్రతినిధిగా మధురై వెళ్లి గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్ మృతికి పలువురు నేతలు, ప్రముఖులు నివాళులర్పించారు. మధురై లోని అపోలో ఆసుపత్రిలో ఆదివారం మృతి చెందిన ఆయన భౌతిక కాయాన్ని ఉదయం 11 గంటలకు ఖమ్మం తీసుకొని వచ్చారు. పార్టీ శ్రేణులు బైక్ ర్యాలీగా ప్రకాష్ నగర్ నుంచి చర్చి కాంపౌండ్ మీదుగా మమత హాస్పిటల్ కు తీసుకొని వెళ్లారు. అక్కడ బాడీ డీకాంపోజ్ కాకుండా రసాయన చర్యలు పూర్తయ్యాక తిరిగి బైక్ ర్యాలీగా సీపీఐ (ఎం) జిల్లా కార్యాలయానికి భౌతికకాయాన్ని తీసుకొని వచ్చారు. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి రెండు గంటల వరకు ఓ గంటపాటు భౌతిక కాయాన్ని ప్రజల సందర్శనార్థం ఉంచారు. వివిధ పార్టీల నేతలు, పలువురు ప్రముఖులు, సీపీఐ (ఎం) కార్యకర్తలు, శ్రీకాంత్ అభిమానులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ... ప్రజా ఉద్యమాలకు, సీపీఐ (ఎం) పార్టీకి యర్రా శ్రీకాంత్ మరణం తీరని లోటు అని పేర్కొన్నారు. సీపీఐ (ఎం) అఖిలభారత 24 మహాసభలతో పాటు పార్టీ కేంద్ర కమిటీ ఆయన మృతికి సంతాపం తెలిపినట్లు పేర్కొన్నారు. పార్టీ కేంద్ర కమిటీ తరపున మరోసారి నివాళు లర్పిస్తున్నట్లు ప్రకటించారు. సంతాప సభ అనంతరం శ్రీకాంత్ భౌతికకాయాన్ని స్థానిక శ్రీనివాస్ నగర్ లోని తన స్వగృహానికి బైక్ ర్యాలీగా తీసుకొని వెళ్లారు.

### మాకే ధైర్యం చెప్పాడు: పోతినేని సుదర్శన్

మార్చి 31వ తేదీన పార్టీ అఖిలభారత మహాసభలకు ఎంతో ఉత్సాహంగా బయలుదేరి వెళ్ళాము... అంతలోనే శ్రీకాంత్ అకాల మృతి చెందడం దిగ్భ్రాంతిని కలిగించిందని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు వ్యాఖ్యానించారు. 1వ తేదీన మధురై చేరుకున్నామని తెలిపారు. 2, 3వ తేదీ రాత్రి వాంతులు, విరేచనాలు అయ్యాయని తన రూమ్మేట్ వెంకట్రాములు ద్వారా తెలిసిందన్నారు. ఆ వెంటనే మధురై లోని అపోలో హాస్పిటల్‌కి వెళ్లి ఈసీజీ తీయించామన్నారు. సంబంధిత రిపోర్టును ఖమ్మంలోని ప్రముఖ కార్డియాలజిస్ట్ పొన్నం సుబ్బారావు కి వాట్సాప్ ద్వారా పంపించామని తెలిపారు. గతంలోనే శ్రీకాంత్‌కు రెండు స్టంట్లు వేశారని, మరోసారి ఇలా జరగటంతో క్యాథ్‌ల్యాబ్ లోకి తీసుకెళు తున్నప్పుడు 'ఏమి కాదు.. ధైర్యంగా ఉండాలని' చెబుతుంటే... ' ఏమి కాదన్నా... నాకు ఇదేం కొత్త కాదుగా.. మీరూ ధైర్యంగా ఉండండి' అని తిరిగి మాకే ధైర్యం చెప్పారని పోతినేని ఆవేదన వెలిబుచ్చారు. చికిత్సల తర్వాత కొంత కోలుకున్న శ్రీకాంత్ ఆ తర్వాత ఆదివారం మరోసారి స్ట్రోక్ రావడంతో తట్టుకోలేకపోయారని ఆవేదన చెందారు. కార్డియాక్ అరెస్ట్ కావటంతో సీఆర్పీ చేసినా ప్రయోజనం లేకపోవడంతో ప్రాణాపాయం నుంచి తప్పించలేకపోయామని డాక్టర్లు తెలిపినట్లు పోతినేని చెప్పారు. శ్రీకాంత్ ముగ్గురు కుమారుల్లో ఒకరు అమెరికాలో ఉంటున్న నేపథ్యంలో బుధవారం ఆయనకు తుది వీడ్కోలు పలకనున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### మొదటిసారి డెలిగేట్‌తో శ్రీకాంత్ సంతోషం: నున్నా

అఖిలభారత మహాసభలకు మొదటిసారి ప్రతినిధిగా ఎంపిక కావడంపై శ్రీకాంత్ ఎంతో సంతోషాన్ని వెలిబుచ్చారని... కానీ అవే తన చివరి మహాసభలు అవుతాయని ఊహించలేకపోయామని సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నున్నా నాగేశ్వరరావు ఆవేదన వెలిబుచ్చారు. జిల్లా నుంచి తనతో పాటు శ్రీకాంత్, మాచర్ల భారతి అఖిలభారత మహాసభలకు ప్రతినిధులుగా వెళ్లామన్నారు. మహాసభలకు వెళ్లేటప్పుడు పోతినేని తో పాటు తామంతా రైల్లో కలిసి వెళ్లామని, తిరిగి వచ్చేటప్పుడు శ్రీకాంత్ తమతో లేకపోవడం బాధాకరమన్నారు. సమ సమాజం కోసం నిరంతరం తపించిన శ్రీకాంత్ ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లడమే ఇప్పుడు తమ ముందున్న కర్తవ్యం అన్నారు. పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ తరపున సంతాపం వెలిబుచ్చారు.

### కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు: బాగం

కమ్యూనిస్టు ఉద్యమానికి శ్రీకాంత్ మరణం తీరని లోటు అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు పేర్కొన్నారు. నవ్వుతూ ఎప్పుడూ ఉల్లాసంగా ఉండే శ్రీకాంత్ తో తన అనుబంధం 30 ఏళ్లుగా కొనసాగుతుందన్నారు. మార్క్సిస్టు పార్టీకి యర్రా వెంకన్న కాలం నుంచి నేటి వరకు యర్రా కుటుంబం అనుబంధం కొనసాగుతూనే ఉందన్నారు. ఆ కుటుంబం పార్టీకి తో అండ అని పేర్కొన్నారు. ప్రజా ఉద్యమాలకు శ్రీకాంత్ మరణం తీరని లోటు అని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ వ్యాఖ్యానించారు.

### శ్రీకాంత్ మరణం జీర్ణించుకోలేకపోతున్నాం: రాయల, పోట్ల, పువ్వాళ్ల

శ్రీకాంత్ మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని కాంగ్రెస్ పార్టీ నేతలు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఆర్టీసీ ఉద్యమ సమయంలో శ్రీకాంత్‌తో కలిసి పనిచేసిన అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. రైతు సమస్యలు, నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో శ్రీకాంత్ తో కలిసి పాల్గొన్న సంఘటనలను స్మరించుకున్నారు.



### శ్రీకాంత్ మరణం ప్రజలందరికీ తీరని లోటు: ఎంపీ వద్దిరాజు, సండ్ర వెంకటవీరయ్య

శ్రీకాంత్ మరణం సీపీఐ (ఎం) కే కాదు ప్రజలందరికీ తీరని లోటని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు. మనోధైర్యం కోల్పోకుండా వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. విద్యార్థి ఉద్యమ కాలం నుంచి శ్రీకాంత్‌తో తనకున్న అనుబంధాన్ని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత సండ్ర వెంకట వీరయ్య గుర్తు చేసుకున్నారు.

మార్కెట్‌లో శ్రీకాంత్ లోటు పూడ్చలేనిది: గుర్రం అచ్చయ్య

ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో శ్రీకాంత్ లేని లోటు పూడ్చలేనిదని సీపీఐ (ఎం.ఎల్) మాస్‌లైన్ నేత గుర్రం అచ్చయ్య స్పష్టం చేశారు. రైతులకు, తమకు తీరని నష్టమన్నారు. కమ్యూనిస్టు ఉద్యమానికి బాధాకరమని సంతాపం తెలిపారు. వీరితో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, టిడిపి జిల్లా నాయకులు కొండబాల కరుణాకర్, ప్రజా ఫ్రంట్ జిల్లా కార్యదర్శి దేవరెడ్డి విజయ్, సీపీఐ (ఎం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, సీఐటీయూ రాష్ట్ర నాయకులు మధు, వంగూరిరాములు, సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, వై.విక్రమ్, బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, సీనియర్ నాయకులు పి.సోమయ్య, ఎం.సుబ్బారావు, తాతా భాస్కర్‌రావు, బత్తినేని వెంకటేశ్వరరావు, బిల్డింగ్ వర్కర్స్ రాష్ట్ర నాయకులు ఆర్.కోటంరాజు, డాక్టర్ సి.భారవి, మాజీ మున్సిపల్ చైర్మన్ అఫ్రోజ్ సమీనా, సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు, ఎస్కే ఖాసీం, గిరి, కోలా లక్ష్మీనారాయణ, సిపిఐ (ఎం.ఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, ఆవుల అశోక్, సీనియర్ అడ్వకేట్ ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, టిఆర్ఎస్ నగర కార్యదర్శి పగడాల నాగరాజు, కుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, అన్నం సేవా ఫౌండేషన్ శ్రీనివాసరావు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శులు, జిల్లా ప్రజా సంఘాల బాధ్యులు, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీతో పాటు, వివిధ ప్రజా సంఘాల నేతలు తదితరులు సంతాపం తెలిపారు











